VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 7 • విజయవాడ శనివారం భాద్రపదం 1-1880 [ఆగస్టు 23-1958] • సంచిక 154

హైకోర్టులో మురుగుతున్న కేసులు

హైదరాబాద్, ఆగస్టు 22

ఈఏడాది ఫిబ్రవరి 1 వ తేదీనాటికి హైకోర్టులో అయిదేళ్ళకు పైనుంచీ నలుగుతున్న కేసులు 850 వున్నాయని శ్రీ స్వామి వేదుయ్య గారడిగిన ఒక ప్రశ్నకు నేడాంధ్ర శాసనసభలో ముఖ్యమంత్రి తరఫున శ్రీ కళా వెంకటరావుగారు జవాబిచ్చారు.

అహ్మదాబాద్‌లో మరో సత్యాగ్రహ దళం అరెస్టు

అహ్మదాబాద్, ఆగస్టు 22

మహాగుజరాత్ జనతాపరిషత్ కమిటీ ఉపాధ్యక్షుడు, ప్రముఖ వర్తకుడు అయిన శ్రీ జస్వంత్ సంఘ్‌వీగారు, ఆయన అనుచరులు నేడు గాంధీ రోడ్డు వద్ద కిర్యాన్ ఉత్పత్తులను ధిక్కరించినందుకు పోలీసులు అరెస్టు చేశారు.

ఇంతకుముందు అరెస్టయిన రెండు దళాలవారికి ఒక్కొక్కరికి వెలరోజుల కైదుశిక్ష విధించారు. వారిలో శ్రీ ఇందులాల్ యాజ్ఞిక్ కూడా వున్నారు.

పశ్చిమాసియాలోని విదేశీ సేనలు వైదొలగాలని ఐరాస తీర్మానం

పది అరబ్ రాజ్యాలు సంయుక్తంగా చేసిన ప్రతిపాదనకు ఏకగ్రీవ ఆమోదం

'ప్రభుత్వ వైఫల్యానికి ప్రకృతి వైపరీత్యాలు సాకుకారాదు'

ఆహార పరిస్థితిపై లోక్‌సభలో ప్రధాని నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందువల్ల ఆహార పరిస్థితి క్లిష్టమైనదని చెప్పటం ఏ ప్రభుత్వానికైనా సిగ్గుచేటని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో ఆహార పరిస్థితిపై చర్చలో జోక్యం కల్పించుకొంటూ చెప్పారు.

అనుసరించిన విధంగా ప్రధాని నెహ్రూ నేడు చర్చలో జోక్యం కల్పించుకుని ప్రసంగించారు. ఆహార సమస్యపై ఇప్పటివరకూ అనుసరించబడిన విధానాలన్నింటికీ తానుకూడా పూర్తి బాధ్యత వహిస్తానన్నారు. "ఇప్పటివరకూ తీసుకోబడిన చర్యలకు బాధ్యత కేవలం ఆహార, వ్యవసాయమంత్రిదే కాదు. యావత్తు మంత్రివర్గమే – భారత ప్రభుత్వంమే దీనికి బాధ్యతవహించుతుంది. కాబట్టి ఖచ్చితంగా అందులో నా బాధ్యతి కూడా వుంది" అని ఆయనన్నారు.

ఆహారోత్పత్తి ప్రాధాన్యతను గుర్తించి నేడుగుర్తించినంత హెచ్చుగా ఒకటిరెండుసంవత్సరాలక్రిందటతాను గుర్తించలేదనికూడా ప్రధానమంత్రి తెలియజేశారు.

"ఈ ముఖ్యమైన గుణపాఠాన్ని నేను బాధతో మెల్లగానైనా నేర్చుకొన్నాను. వ్యవసాయోత్పత్తి కంటే, ముఖ్యంగా ఆహారోత్పత్తి కంటే ప్రధానమైన సమస్యలేదని నేనిప్పుడు గుర్తించాను. భారత ప్రభుత్వమూ, రాష్ట్రాలూ సంఘంకూడా దీనిని గుర్తించాయి. అందుకోసం కృషిని ప్రారంభించాయికూడా, రాష్ట్ర ప్రభుత్వాలుకూడా దాని ప్రాధాన్యతను గుర్తించేటట్లు చేయడానికి మేము చేయవలసినదంతా చేశాం."

జనాభా పెరుగుదలను అరికట్టటం అన్నది ఆహార సమస్యా పరిష్కారానికి ఉపకరించే దీర్ఘకాల పరిష్కారం మాత్రమే. ఆహార పదార్థాలను అధికంగా ఉత్పత్తిచేయటం మొక్కటే తక్షణ పరిష్కారమని శ్రీ నెహ్రూ చెప్పారు.

ఆహారోత్పత్తి బాధ్యత ప్రధానంగా రాష్ట్రప్రభుత్వాలకు సంబంధించినది కాన్నీ రాష్ట్రప్రభుత్వాలు కేవలం తమ తమ రాష్ట్రాల ప్రయోజనాలనుమాత్రమే దృష్టిలోవుంచుకొని వ్యవహరించటం కిద్దు. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా స్వల్పకాల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని, మొత్తం జాతిప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించటం ఏదృష్టితో చూసినా మంచిదికాదు.

గత కొలది సంవత్సరాలలోను ప్రకృతి మనలను అనుగ్రహించలేదు; పైగా ఆగ్రహించింది. ప్రభుత్వ వైఫల్యానికి ఇది సాకు కారాదనుకోండి. వాతావరణం సరిగా లేనందున ఆహార పరిస్థితి క్లిష్టంగా తయారైనదని చెప్పటం ఏ ప్రభుత్వానికైనా సిగ్గుచేటని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశంలో అర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో ఆహార పరిస్థితి మరీ క్లిష్టంగా వుందని చెప్పుతూ, ప్రధాన మంత్రి ఇలా అన్నారు:

స్వేచ్ఛావ్యాపారం గుణగణాల జోలికి నేనిప్పుడు అంతగా పోదల్చుకోలేదు. అదికొన్ని సుగుణాలను కల్గివుంటే వుండవచ్చు; కాని ఈ సందర్భంలో నేనొక విషయం చెప్పదలచాను. స్వేచ్ఛావ్యాపారం దుర్బలులను కాలదాని వేస్తుంది; బలసంపన్నులను బలపర్చుతుంది; అది ఇతరుల భుజాలపై ఎక్కి స్వారీ చేస్తుంది. అందుకే వెనుకబడిన ప్రాంతాలు, వెనుకబడిన దేశాల అభివృద్ధికి స్వేచ్ఛా వ్యాపారం పెద్ద అవరోధమని శ్రీ నెహ్రూ వివరించారు.

భారతదేశ పరిస్థితిని బాగా అభివృద్ధిచెందిన అమెరికా, సోవియట్ యూనియన్, జర్మనీలవంటిదేశాలతో పోల్చటం సరికాదు. ఎందుకంటే ఈ దేశాలలో జనాభావత్తిడి అంతగా లేదు. అయితే భారతదేశంతో పోల్చదగినది ఒకేఒక దేశంవుంది. అదేచైనా. భారత – చైనా దేశాల సమస్యలు దాదాపు ఒకటేనని చెప్పవచ్చు. చైనాదేశంలో కూడా వ్యవసాయ సమస్యను పరిష్కరించటం చాలా క్లిష్టతరంగానే వుండగలదని తాను భావిస్తున్నట్టు శ్రీ నెహ్రూ చెప్పారు.

వ్యవసాయదారుల సంపూర్ణ సహకారం పొందగల్గినప్పుడే అధికాహారోత్పత్తిసాధ్యమని శ్రీ నెహ్రూ చెప్పారు. పటుతరమైన ఈ ఆహార సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వానికి పార్లమెంటు సభ్యులు యావన్మందీ చేయూత నివ్వాలని ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు. రైతాంగంలో ఉత్సాహం, ఉత్తేజం, ఆత్మవిశ్వాసం, వృద్ధిపింపజేయటానికి అంతా కృషి చేయాలని ఆయన అన్నారు.

భారతదేశంలో చాలా ప్రమాదకరమైన ధోరణి ప్రబలిపోతున్నట్లు తాను గుర్తించానని చెప్పతూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: ప్రతిదానికీ ఇతరులవంక చూడటం ఒక జబ్బుగా పరిణమిస్తోంది. మున్సిపాలిటీలు రాష్ట్ర ప్రభుత్వంవైపు, రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వంవైపు, కేంద్రప్రభుత్వం విదేశాలవైపు సహాయంకోసం చూడటం అలవాటుకొని చూడటం జరుగుతోంది. అందువేత దేశంలో స్వయంసహాయక ఉద్యమం ప్రారంభించవలసిన అగత్యం ఏర్పడింది. సమాజవికాస ఉద్యమం ఏవో కొన్ని రోడ్లను, స్కూళ్ళను నిర్మిస్తే సరిపోదు; అది మానవులను తీర్చిదిద్దాలి; వారిలో ఆత్మవిశ్వాసాన్ని జనింపజేయాలని శ్రీ నెహ్రూ చెప్పారు.

తీర్మానంపట్ల సోవియట్, భారత ప్రతినిధుల హర్షం

ఐరాస కార్యాలయం, ఆగస్టు 21

లెబనాన్, జోర్డాన్‌లనుండి ఆంగ్లో అమెరికన్ సైన్యాలను ఉపసంహరించి, పశ్చిమాసియాలో శాంతి ప్రతిష్ఠాపనకు పూనుకోవలసిందిగా ఐరాస కార్యదర్శిని కోరుతూ పది అరబ్ దేశాలు ప్రవేశపెట్టిన సంయుక్త తీర్మానాన్ని నేడు ఐరాస ప్రత్యేక సర్వసభ్యసమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా సోవియట్, పశ్చిమ దేశాలు తమ తీర్మానాలను ఉపసంహరించుకున్నాయి.

ఐరాసలో సభ్యరాజ్యాలైన పది అరబ్ దేశాలు నిన్న నాలుగు తీర్మానాన్ని తయారు చేశాయి. ఆ తీర్మానాన్ని నేడు ఐరాస సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టాయి.

పశ్చిమాసియా పరిస్థితిపై సత్వర చర్చలు జరిపేందుకే ఐరాస ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే.

'ఇతరుల వ్యవహారాల్లో అరబ్బులు జోక్యం కల్పించుకోరు'

ఇతర దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో అరబ్బుదేశాలు ఏకారణంగా జోక్యం కల్పించుకోవని అరబ్ దేశాల తీర్మానంలో విస్పష్టంగా పేర్కొనబడింది. ఈ సందర్భంలో, పశ్చిమాసియాలో శాంతి పరిస్థితుల్ని నెలకొల్పేందుకు ఐరాస కార్యదర్శి హామర్‌షోల్డ్ సత్వరమే నిర్దిష్టమైన చర్యలను చేపట్టాలనికూడా ఈ తీర్మానంలో కోరారు.

అరబ్ దేశాల తీర్మానానికి 80 దేశాలు అనుకూలంగా ఓటుచేశాయి డోమినికన్ రిపబ్లిక్ మాత్రం వోటింగ్‌లో పాల్గొనలేదు

వారంరోజుల పాటు జరిగిన ఉద్రిక్త చర్చల అనంతరం నేటి అరబ్ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడ్డంతో సభ్యులంతా మిన్నుముట్టేలా హర్షధ్వానాలు చేశారు.

ఓటింగ్ జరిగినతరువాత మరో రెండు తీర్మానాలు ఉపసంహరించబడ్డాయి. వీటిలోఒకటి సోవియట్‌ది; రెండవది ఏడు పశ్చిమరాజ్యాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన తీర్మానం.

అరబ్ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ, సూడాన్ విదేశాంశాఖ మంత్రి మహ్మద్ అహ్మద్ మహ్జూబ్ "ఈతీర్మానం ద్వారా పశ్చిమాసియా "కుటుంబ" వివాదం సుఖాంతమైందని" అన్నారు.

అరబ్ దేశాలు సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానాన్ని హర్షధ్వానాలతో సమర్థించిన విషయం పాఠకులకు విదితమే. వారికి ఒకకుమారుడు కూడా కలిగాడు. శ్రీమతి మా చిన్‌లాన్ కూడా డాక్టరే. ఆమె బైరూట్‌లోని పరియాన్‌లోని పిల్లల ఆసుపత్రిలో పని చేస్తున్నారు.

దాదాపు నెల రోజులుగా భారతదేశంలో వున్న శ్రీమతి కొట్నీస్ ఆగస్టు 29 వ తేదీన పెకింగ్‌కు బయలుదేరి వెడతారు.

'ఎట్టిపాటవ పరీక్షలైనా పసికట్టవచ్చు'

ప్రాక్పశ్చిమ శాస్త్రవేత్తల సంయుక్త ప్రకటన

జెనీవా చర్చలు సమాప్తి

జెనీవా, ఆగస్టు 21

ప్రపంచంలో అణ్వస్త్రపాటవ పరీక్షలు ఎక్కడ జరిగినా, వాటిని యిట్టే పసికట్టేందుకు అవసరమైన సాంకేతిక అంశాలపై జెనీవాలో జరుగుతున్న ప్రాక్ పశ్చిమ శాస్త్రవేత్తలు ఒక ఒప్పందానికి వచ్చారు.

అణ్వస్త్ర పాటవ పరీక్షలు ఎక్కడ జరిగినా వాటిని కనిపెట్టడానికి అవకాశ మున్నదా లేదా అన్న విషయమై చర్చించేందుకని 1958 జూలై 1 న జెనీవాలో ప్రాక్పశ్చిమదేశాల శాస్త్రవేత్తలు సమావేశమైనారు. నాటినుండి నేటివరకు చర్చలు సాగుతున్నాయి. నేటితో శాస్త్రవేత్తల చర్చలు ముగిశాయి.

చర్చలు ముగిసిన వెంటనే శాస్త్రవేత్తల సమావేశభవనాలు తుది పత్రికా ప్రకటనచేస్తూ ఈవిధంగా చెప్పాయి.

ఆ ప్రకటనలో యింకా ఈ క్రింది అంశాలున్నాయి: అణ్వస్త్ర పాటవ పరీక్షల ఆచూకీకై చెందిన కంట్రోల్ విధానమంతా ఒక అంతర్జాతీయ కంట్రోల్ సంస్థ పర్యవేక్షణక్రింద జరగాలని నిపుణులైన శాస్త్రవేత్తలంతా ఒక అంగీకారానికి వచ్చారు ఈ సంస్థ – వివిధ సాంకేతిక పరికరాలను చెందిన వ్యవహారాలను చూస్తూ వుంటుంది.

అణ్వస్త్రపాటవ పరీక్షలను నిలుపుదల చేయాలంటూ ప్రపంచ వ్యాపితంగా ఒక ఒప్పందం కుదిరినప్పుడు దానిని ఎవరైనా ఉల్లంఘించి దొంగతనంగా పాటవ పరీక్షలకు పూనుకున్నట్లయితే వాటిని సాంకేతికంగా అత్యంత సులువుగా కనిపెట్టవచ్చునని కూడా నిపుణులు ఒప్పుకొనినట్లు తెలుస్తోంది.

ఇందులకై, పలుప్రాంతాల్లో అనేక కంట్రోల్ కేంద్రాలను తగు పరికరాలతో నెలకొల్పాలని శాస్త్రజ్ఞులు సూచించారు. వివిధ ఖండాలలోను, దీవుల్లోను, సముద్రాలలో కొన్ని ఓడలమీద నుండి కూడా కొనసాగించవచ్చునని నిపుణులు అభిప్రాయపడ్డారు

నేటి 7 వారాలుగా జరుగుతున్న సాంకేతికచర్చల విషయమై ప్రాక్పశ్చిమ దేశాల అణుశాస్త్రవేత్తల మధ్య పరస్పర అవగాహన ఏర్పడిందని పశ్చిమదేశాల ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ జేమ్స్ బి. ఫిస్క్ నేడిక్కడ చెప్పారు.

సోవియట్ ప్రధాన ప్రతినిధి ప్రొఫెసర్ – ఫైడరోవ్ మాట్లాడుతూ, పాటవ పరీక్షలను ఆచూకీ తీయడానికి కంట్రోల్ కేంద్రాన్ని నెలకొల్పడం అవసరమని, ఇదేమంత కష్టమైన పనికాదని అన్నారు. ఎంతటి ఉన్నతరకపు పాటవ పరీక్షలైనాసరే అతి సులువుగా కనిపెట్ట వచ్చునని కూడా ఆయన పేర్కొన్నారు. జెనీవాలో సమావేశమైన శాస్త్రవేత్తలు ప్రపంచశాంతికి దోహదం చేశారని ప్రొఫెసర్ ఫైడరోవ్ అన్నారు.

సంవత్సరం పాటు పాటవపరీక్షల నిలుపుదల

ఐక్ ప్రకటించ నున్నాడట

వాషింగ్టన్, ఆగస్టు 22

అణ్వస్త్ర పాటవ పరీక్షల్ని ఒక సంవత్సరంపాటు నిలుపుదల చేస్తూ అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఒక ప్రకటన చేయడానికి సిద్ధంగా వున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఇదే సమయంలో, పశ్చిమ అట్లాంటిక్‌నుండిగాని లేదా పసిఫిక్‌నుండిగాని సోవియట్‌తో కలసి అంతర్జాతీయ నిషేధాన్ని అమలుజరిపే విషయమై సంప్రతింపులు జరపడానికి కూడా ఐక్ సిద్ధంగా వున్నట్లు తెలుస్తోంది.

ఈ విషయమై అమెరికా-బ్రిటన్, ఫ్రాన్స్‌లతో సంప్రదింపులు జరుపుతోంది.

పాటవ పరీక్షల్ని నిలుపుదల చేస్తూ ఐక్ అతిత్వరలోనే ఒక ప్రకటన చేయవచ్చునని భావించబడుతుంది.

'కేరళ ఘటనలపై నిష్పాక్షిక విచారణను ప్రధాని నెహ్రూ సూచించలేదు'

ఢిల్లీ పత్రికాగోష్ఠిలో శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 22

కేరళలో ఇటీవల సంభవించిన ఘటనలపై నిష్పాక్షిక విచారణ జరపాలని ప్రధాని నెహ్రూ సూచించారా అన్న ప్రశ్నకు కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ లేదని సమాధానమిచ్చారు.

ఢిల్లీలో జరిగిన పత్రికా విలేఖరుల మంత్రితో మీట్ గోష్ఠిలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగించారు. కేరళలో పరిస్థితులపై విలేఖరులు 75 నిమిషాలసేపు ఊపిరాడకుండా వేసిన ప్రశ్నలన్నింటికీ శ్రీ నంబూద్రిపాద్ సమాధానం చెప్పారు.

కేరళలో ఇటీవల సంభవించిన పరిణామాలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని ప్రధాని నెహ్రూముందు, కేంద్ర హోమ్‌మంత్రి పంత్ ముందు తానుంచానని శ్రీనంబూద్రిపాద్ చెప్పారు.

ప్రశ్న: మీ విశదీకరణతో శ్రీ నెహ్రూ, శ్రీపంత్‌గారలు సంతృప్తి చెందారా?

జవాబు: దానికి జవాబు నేనెలా చెప్పగలను?

ప్రశ్న: ఆయనెలలత్రం కేరళ, కేంద్రప్రభుత్వాలమధ్య సంబంధాలు సుహృద్భావ పూరితంగా వున్నట్టు మీరు చెప్పివున్నారు మరి ఆ సంబంధాలు ఈనాడెలావున్నాయని భావిస్తున్నారు?

జ: ఇటీవల కాలంలో కేంద్రప్రభుత్వానికీ, మాకు మధ్య సంబంధాలు నేను ఆశించినంత మంచిగా లేవు.

ప్రశ్న: ప్రధానమంత్రి, హోమ్ తర్వాత ఆ సంబంధాలు మీరు ఆశించినదానికి సన్నిహితమయ్యాయా?

జవాబు: ఇప్పుడప్పుడే ఈప్రశ్నకు జవాబు చెప్పలేను.

ప్రశ్న: కేరళలో పరిణామాలను గురించి నిష్పాక్షిక విచారణ జరిపించాలని శ్రీ నెహ్రూ మీకు సూచించారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా "లేదని" శ్రీ నంబూద్రిపాద్ జవాబిచ్చారు.

ప్రశ్న: కేరళలో పరిస్థితులు సర్దించటానికి అఖిలపక్ష సభను సరపటమో, లేదా కేరళలో మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించటమో చేస్తే బాగుంటుందని మాకే సంస్థానాల శాఖ కార్యదర్శి శ్రీ వి. పి. మీనన్ చేసిన సూచనపై మీ అభిప్రాయమేమిటి?

జవా: మిశ్రమ ప్రభుత్వి స్థాపన నూ చదనకు సంబంధించినంతవరకు "వీల్లేదు" అనే నా సమాధానం. పోతే అఖిలపక్ష సభకు సంబంధించినంత వరకు పరిస్థితులు పరిపక్వమైప్పుడు ఆలోచించవచ్చు

ప్రశ్న: కేరళలో శాంతిభద్రతలను నెలకొల్పాలన్న యోచన కేంద్రానికి ఉన్నట్టు మీరు భావిస్తున్నారా?

జవాబు: లేదు.

ప్రశ్న: తిప్పుఎవరివైనా, కేరళలో భద్రత లేదనటం నిజంకాదా?

జవాబు: భద్రతలేదని మీరు భావిస్తున్నారు, అయినప్పుడు భద్రత వున్నట్లుగానే భావించమని మీరు నేను ఎలా చెప్పగలను?

ప్రశ్న: ప్రజలలో ఒక భాగం భద్రతలేదని భావిస్తున్నప్పుడు, దానికి బాధ్యులు ఎవరైనా కావచ్చు, అది విషమపరిస్థితి కాదా?

(మిగతా 4వ పేజీలో)

సమ్మె విరమించ వలసిందిగా కార్మికనాయకుల విజ్ఞప్తి

ప్రభుత్వశాఖలపనివారికికొన్నిసౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వ అంగీకారం

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాద్, ఆగస్టు 22

ప్రభుత్వ శాఖల పనివారలకు కొన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం అంగీకరించింది కనుక సమ్మె సంకల్పాన్ని విరమించవలసిందిగా వారికి ఎ. పి. టి. యు సి. హెచ్. ఎం. ఎస్. కార్మికనాయకులు నేడు విజ్ఞప్తిచేశారు.

ఈనెల 27 వ తేదీనుంచీ ప్రభుత్వ శాఖల పనివారు 30 వేల మందిసమ్మె చేయడానికి నిశ్చయించి ప్రభుత్వానికి నోటీసు లిచ్చారు. ఆ నోటీసులో పేర్కొన్న కోర్కెలను గురించి కార్మిక నాయకులు రెండు రోజులుగా మంత్రులతో సంప్రతింపులు సాగించారు.

ఇప్పుడు పనివారి సర్వీసును పరిగణించడానికి ఉభయ నగరాల్లోవున్న పనివారికి ఆరురూపాయల నగర భత్యం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది.

తెలంగాణా ప్రాంతంలో పనివారిని తరగతులుగా విభజించే సమస్య, ఆంధ్ర ప్రాంతంలో పి. డబ్ల్యు. డి విద్యుచ్ఛాఖలు పేమిటీ పరిశీలనక్రిందికొచ్చిన పక్షంలో వారి తరగతి విభజన సమస్యను కూడా పరిశీలించడానికి ఒక కమిటీని నియమించేందుకు ప్రభుత్వం అంగీకరించింది.

సమ్మెకమిటీ తరఫున శ్రీయుతులు మద్దూం మొహియుద్దీన్, బి. మహాదేవ సింగ్, కె. ఎల్. నరసింహం, గుత్తా రాజారావు, టి. గోవిందసింగ్, ఎం. గోవిందాచారిగార్లు నేడొక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో ఇలా వుంది:

ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్, హింద్ మజ్దూర్ సభ తదితర స్వతంత్రులతోకూడిన సమ్మె కమిటీవారు కార్మిక ప్రతినిధులకు, ఆంధ్ర ప్రభుత్వానికి జరిగిన సంప్రతింపుల వివరాలను పరిశీలించారు. ఇప్పుడు ప్రభుత్వం కొన్ని సౌకర్యాలను కల్పించడానికి అంగీకరించింది. మిగతా సమస్యల పరిష్కారానికి కూడా అంగీకరించింది. కనుక ఈనెల 27 వ తేదీ నుంచి సమ్మె చేస్తామని నోటీసు లిచ్చిన అన్ని కార్మికసంఘాలవారు తమ నోటీసులను ఉపసంహరించుకోవలసిందనీ, సమ్మె సంకల్పాన్ని విరమించవలసిందనీ సమ్మె కమిటీవారు ఆ యా సంఘాల వారిని అభ్యర్థిస్తున్నారు.

శ్రీమతి కొట్నీస్‌కు షోలాపూర్‌లో పౌరసన్మానం

షోలాపూర్, ఆగస్టు 21

చైనాకు భారతీయ వైద్యబృందాన్ని నాయకుడుగా వెళ్ళి అక్కడ మరణించిన డాక్టర్ కొట్నీస్ పతి శ్రీమతి మా చిన్‌లాన్‌కు నేడు షోలాపూర్ మునిసిపాలిటీవారు పౌరసన్మానం జరిపారు.

డాక్టర్ కొట్నీస్ షోలాపూర్‌కు చెందినవారు. పట్టణంలోని ఒక పార్కుకు డాక్టర్ కొట్నీస్ పేరు పెట్టడానికికూడా మునిసిపాలిటీ నేడు నిర్ణయించింది.

చైనాలోని షియాహాంగ్ అనే పట్టణంలో డాక్టర్ కొట్నీస్ స్మారకచిహ్నం ఒకటి నిర్మించబడింది.

ఈ విషయాన్ని శ్రీమతి కొట్నీస్ సభలో తెలిపారు.

డాక్టర్ కొట్నీస్ చైనాలో వుండగా, తనతోపాటు పనిచేసిన చైనా యువతిని వివాహమాడిన విషయం పాఠకులకు విదితమే. వారికి ఒకకుమారుడు కూడా కలిగాడు. శ్రీమతి మా చిన్‌లాన్ కూడా డాక్టరే. ఆమె చైనాలోని పరియాన్‌లోని పిల్లల ఆసుపత్రిలో పని చేస్తున్నారు.

దాదాపు నెల రోజులుగా భారతదేశంలో వున్న శ్రీమతి కొట్నీస్ ఆగస్టు 29 వ తేదీన పెకింగ్‌కు బయలుదేరి వెడతారు.

తరిగొప్పులవద్ద రైలుప్రమాదం

విజయవాడ, ఆగస్టు 22

బందరునుండి వచ్చే ప్యాసింజరు రైలుబండి ఈవేళ మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో తరిగొప్పుల వద్ద ప్రమాదానికి గురైంది.

మూడుపెట్టెలు పట్టాలుతప్పినాయి. ఇంతవరకు అందిన సమాచారాన్నిబట్టి మొత్తం ఆరుగురికి గాయాలు తగిలాయనీ, వారిలో ఒకరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదనీ తెలుస్తున్నది.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన నిజ శ్రావణం
శుద్ధ నవమి 1 – 39
జ్యేష్ఠ రా. 12 – 4

విశాలాంధ్ర

శనివారం 23-8-58
శకమాన భాద్రపదం 1-1880

ఆహారోత్పత్తి

అవసరానికి అనుగుణంగా దేశంలో ఆహారోత్పత్తిజరగడం లేదు. జాయగా పంటలుపండిన సంవత్సరాల్లో సహితం కొరత వుంటున్నది. పంటలు దెబ్బతిన్నందున యీ యేటి పరిస్థితి మరింత ఆందోళనకరంగా పరిణమించింది. గత పార్లమెంటు సమావేశంలో ప్రధానమంత్రి, ఆహార శాఖా మంత్రులు ఫరవాలేదని ప్రకటనలు చేశారు. కాగా ఇప్పుడు మాత్రం ప్రధానమంత్రి ఆహార సమస్యపై ఆందోళన వ్యక్తం చేశారు. అధికాహారోత్పత్తి అవసరాన్ని నొక్కి చెప్పారు. చెప్పితేనే చాలదు తగు చర్యలు తీసుకున్నప్పుడే ఫలితం లభిస్తుంది.

ఈ సమస్యపట్ల యిదివరకు కూడా ప్రభుత్వ పాలకులు పొరపాటు అంచనాలు వేశారు. మొదటి ప్రణాళికతోనే ఆహార సమస్య పరిష్కారం అయిపోతుందని చేసిన ప్రకటనలు న్నాయి. ఆహార దిగుమతుల అవసరమే ఉండదని ప్రధాన మంత్రే లోగడ ప్రకటించారు. కాని అంచనాలు తల్లక్రిందులయ్యాయి. అందుకు కారణం ప్రభుత్వం అనుసరించిన విధానాలే.

గత పది సంవత్సరాలూ మీటా నూరు కోట్ల రూపాయలకు ఆహారం దిగుమతి చేసుకుంటున్నాం. ద్వితీయ ప్రణాళికాలం అయిదేళ్ళలోనూ 60 లక్షల టన్నులు దిగుమతి చేసుకుంటే సరిపోతుందని ప్రభుత్వం అంచనా వేసింది. కాని గడచిన రెండున్నర సంవత్సరాల్లోనే 50 లక్షల టన్నుల ధాన్యాలు దిగుమతి చేసుకోవలసి వచ్చింది. నిరుడుదాదాపు 36 లక్షల టన్నుల ధాన్యం దిగుమతి అయింది పోగా ఈ యేటి పంట నిరుటి కంటె 67 లక్షల టన్నులు తగ్గింది. పెరిగిన జనాభాను బట్టి అదనంగా 50 లక్షల మందికి ఆహారాన్ని సప్లై చేయాలి అందుకు మరో ఏడు లక్షల టన్నులు అవసరం. నిరుటి స్థాయిని తలకొక్కటికి 13.2 ఔన్సుల చొప్పున చూస్తే యీ యేటి కొరత 113 లక్షల టన్నుల వరకూ వుంటుంది కాని ఇప్పటి వరకు అమెరికాతోగాని, మరొకరితోగాని చేసుకున్న ఒడంబడికలను బట్టి 35 లక్షల టన్నుల వరకు మాత్రమే దిగుమతి ఏర్పాట్లుంటాయి. మిగతా కొరత ఎలా సర్దుకుంటుందనేది ఒక సమస్యగా దేశం ముందున్నది.

ఇందుకు తోడు అధికోత్పత్తికి అవసరమైన ఎరువుల సప్లై పరిస్థితికూడా అధ్వాన్నంగా వున్నదని ఆహారమంత్రి వెల్లడించారు. 15లక్షలనుండి 50 వేల టన్నుల అమోనియా సల్ఫేట్ అవసరం కాగా 8 లక్షల 63 వేల టన్నులు మాత్రమే సప్లయి అ[illegible] కాగలదని చెప్పారు. మరొకవైపు ఎక్కువగా ఎరువులు వాడి అధికాహారాన్ని ఉత్పత్తి చేసే ఆంధ్ర దేశానికి వ్యతిరేకం చేసిన ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణాన్నికూడా కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది

ఆహార కొరత అధిక ధరల రూపంలో వెల్లడవుతోంది. గత సంవత్సరాలతో పోల్చితే యీ సంవత్సరంధరలుమరీ పెరిగాయి. జనవరినుండి ఆగస్టుకి 15 శాతం వరకుఎక్కువయ్యాయి. రానున్న రెండు, మూడు మాసాలు గడ్డు మాసాలు. దానికితోడు అదనపు కొరత యిప్పుడేర్పడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ పరాకు విడిచి సత్వర చర్యలు తీసుకోవలసిన సమయ మిది.

దేశం మొత్తంమీద గల 561000 గ్రామాలకూ, పట్టణాలకూ గాను యిప్పుడు 41 వేలు మాత్రమే చౌకడిపోలు ఏర్పాటైనవి. అన్ని రాష్ట్రాలలోనూ యీడిపోల సంఖ్యను పెంచాలి నిలవ చేసిన భూస్వాములనుండి ప్రభుత్వం ధాన్యాన్ని సేకరించడం అవసరం. చట్టా వ్యాపారస్తులు ప్రజల ఆకలిపై ఆధారపడి లాభాల వేట సాగించడానికి అవకాశంలేకుండాచేయాలి. భూస్వాములకు, ఆహారధాన్యాలను నిల్వచేసే వ్యాపారులకు మిల్లు యజమానులకు, బ్యాంకులు అప్పులివ్వడం పూర్తిగా తగ్గించాలి. అధికాహారోత్పత్తికి ప్రోత్సాహమిస్తూ వ్యవసాయ పనిముట్లు విత్తనాలు, ఎరువులు, కొనుక్కోవలసిన సామాన్య వైతులకు అప్పు సదుపాయాలు పెంచాలి.

అన్ని వస్తువుల ధరల స్థిరీకరణకు తగుచర్యలు తీసుకోవాలి. ధాన్యానికి కళ్లాల రోజుల్లో తక్కువ ధరకుండి తరువాత ధర హెచ్చటం మామూలు. ఈ పెరుగుదలను అదుపులోపెట్టాలి. వైతులు వండించే పంటలకు కనీస ధరల హామీ అవసరం. అదే సమయంలో ప్రజలుకొనుక్కునేందుకు వీలుగా ధరల్ని అదుపులో పెట్టడమూ అవసరమే.

నూరింట 70–80 మంది వరకువున్న సామాన్య వైతులు ఉత్సాహపడకుండా అధికాహారోత్పత్తి జయప్రదమవ్వడం దుర్లభం. వారిపై యీ మధ్య పడిన అదనపు పన్నులభారాన్ని తొలగించి ప్రోత్సాహమివ్వాలి.

నీటి వసర్లను పెంపొందించే చిన్న పెద్ద ప్రాజెక్టుల నిర్మాణాలు మందగించకుండా చూడాలి. కె. సి. కెనాలుపరలె ప్రధాన కట్టడాలు తయారైనా పంట కాలవలు తయారుకానివి, తుంగభద్ర ప్రాజెక్టుపరలె అన్నీ తయారైనా భూమి సాగుకు తేబడనవి చాలా వున్నాయి. అవి వెంటనే సద్వినియోగానికి వచ్చేలా చూడాలి.

ఆహార కొరత అనేది మన దేశానికి బట్టిన దీర్ఘకాల వ్యాధి. తోటి వైనా తగు చర్యల్ని తీసుకొని యీవ్యాధిని నిర్మూలించుకోకలిగింది. తాత్కాలిక ఉపశమనాలతోగాక సత్వరమే అవసరమయిన వ్యవసాయ సంస్కరణలను అమలు జరిపితేగే యీ వ్యాధి కుదురుతుందనేది వైనా అనుభవం. పంచవర్ష ప్రణాళిక ప్రకటించిన మేరకైనా అన్ని రాష్ట్రాలచే యీభూసంస్కరణలను కేంద్రప్రభుత్వం సత్వరమే అమలు జరిపించ కలిగితేనే ప్రధాన మంత్రి వెల్లడించిన ఆందోళనకు అర్థం వుంటుంది.

ప్రభుత్వ శాఖలలోని పనివారల కోర్కెలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యాజమాన్యాన వున్న ఎల్టీసిటీ, పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపులు, హైడేస్, వాటరీ వర్క్స్, అగ్రికల్చరల్ ఫారములు, హాస్పిటల్స్ మొదలగు డిపార్టుమెంటులలోనూ పేపరుమిల్లు, ప్రెస్సు మొదలగు పరిశ్రమలలోను పని చేస్తున్న కార్మికుల సుమారు 30,000 మంది వుంటారని అంచనావేయబడింది. వీరిలో చాలమంది ఆయా సంవత్సరాలుగా పనిచేసినా వర్క్‌ఛార్జిడ్ ఎస్. ఎం. ఆర్., రోజువారీ వారు, మార్కెట్టు కేటుగల వారు, టెంపరరీవారు అనే పేరుతో వున్నారు. ఆంధ్రప్రాంతంలో నున్న వారి జీతాలు, కరువుభత్యం 1947లో నిర్ణయించబడినవే ఇంతవరకు అమలులో వున్నాయి.

వారి కనీస వేతనాలు యీ క్రింది విధంగా వున్నాయి.

ఎల్టీసిటీ: రు 16-½-25;20-1-30 పి. డబ్ల్యు. డి: రు 15-½-20; 20-½-30; 0-14-0 నుండి 1-4-0 (వీరికి కరువుభత్యంలేదు); హైడేస్: రు 28, 38 (వీరికి కరువుభత్యంలేదు); 15-½-20; హాస్పిటల్స్: రు 15-½-20; 18-½-20; అగ్రికల్చరల్ ఫారములు: రు 9-15; 15-25; పేపరుమిల్లు: రు 0-14-0, 1-0-0, 0-10-0, 0-14-0.

కరువుభత్యం రు 20 లోపు జీతం తీసేవారికి రూ 18/- లు, రు 21నుండి రు 40 ల వరకు రు 19/-లు, రు 41 నుండి రు 60 ల వరకు రు 22/- లు, రు61నుండి రు 100ల వరకు రు24/-లు ఇస్తున్నారు. హెచ్చుతుంది పనివారికి బ్రావిడెంటుఫండు వసతి, సంవత్సరవారీ ఇంక్రిమెంటులు, ఉద్యోగ భద్రత, సెలవులులేవు. కార్మిక శాసనాలు ఎక్కువమందికి వర్తించవు.

తెలంగాణా ప్రాంతంలోని యీ తరగతి కార్మికుల వేతనాలు, కరువు భత్యం 1951 లో నిర్ణయించబడినవే ఇంతవరకు అమలులో వున్నాయి.

రెండు ప్రాంతాలలోని; కార్మికులు తమ తమ సంఘాలద్వారా జీతాల పెంపుదల, సర్వీసు భద్రత, రిటైర్మెంటు బెనిఫిట్సు, సెలవులు మొదలగు కోర్కెల కొరకు వివిధ రూపాలలో ఆందోళన, పోరాటాలు సాగిస్తూ వచ్చారు.

రాష్ట్ర వ్యాపిత ఉద్యమ నిర్మాణానికి మొదటిసారిగా 19-8-56 న ప్రభుత్వ శాఖలలోను, పరిశ్రమలలోను పనిచేస్తున్న కార్మికుల ప్రతినిధుల సదస్సును విజయవాడలో ఏర్పాటుచేసి ప్రధాన కోర్కెలను రూపొందించారు.

తెలంగాణా ప్రాంతంలోని యీ తరగతి కార్మికులు తమ జీతాల పెంపుదలకొరకు అనేక సమ్మెలు చేశారు. అప్పటి హైద్రాబాద్ ప్రభుత్వం 18 పరిశ్రమలకు 'వేజ్ బోర్డు'లను నియమించింది. ఆ వేజ్ బోర్డులు తమ సిఫారసులను ప్రభుత్వానికి అందజేసినా, వాటిని అమలు జరపకుండా, కొంతమందికి – రూ 26/- కంటె జీతం తక్కువ వున్నవారికి – వారి వేతనాలలో, కరువుభత్యంలో నెలకు రూ 3-8-0 లు మాత్రమే ఇచ్చారు. కార్మికుల వేజ్ బోర్డుల నిర్ణయాలను అమలు జరపాలని ఆందోళన చేస్తూ వచ్చారు.

హనుమంతరావు కమిటీ

హింద్ మజ్దూర్ సంఘం వాయ కర్తృత్వవున్న సంఘాలు ఆంధ్రప్రదేశ్ అవతరణకుముందు నెల రోజులకు పైగా వేతనాల పెంపుదల కొరకు సమ్మె చేశారు. అప్పటి హైద్రాబాద్ మంత్రివర్గం 'హనుమంతరావు కమిటీని' నియమించింది. ఈ కమిటీవారు వేజ్ బోర్డుల సిఫారసులను పరిశీలించి వేతనాల సమస్యపై ప్రభుత్వానికి సిఫారసు చేస్తారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంలో యేర్పడిన శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గం హనుమంతరావు కమిటీ సిఫారసులను అమలు జరుపుతామని హామీ యిచ్చింది. అలా హామీ యిచ్చినప్పటికి ఆ కమిటీవారు 1957 మేనెలలో అందజేసిన రిపోర్టును ఇంతవరకు ప్రభుత్వం అమలుపర్చలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ ఉద్యోగస్తులందరికి 1-4-1957 నుండి కరువుభత్యంతో రూ- 6/-లను పెంచి చెల్లిస్తూ జీ.ఓ. విడుదల చేసింది. ప్రభుత్వ అమలు జరపించ కలిగితేనే ప్రధాన మంత్రి వెల్లడించిన ఆందోళనకు అర్థం వుంటుంది.

ఏ. వి. రమణయ్య

1—4—57 నుండి అమలు వచ్చాయి; ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని పనివారందరికి ఒకే రకమైన సర్వీసు పరిస్థితులను కలుగచేయాలి. సిటీ అలవెన్సు రూ 6/-లను హైదరాబాద్, నిజామాబాద్, కార్మికులకు అమలుజరుపుతూ, ఆంధ్రప్రదేశ్ పట్టణాలలోని కార్మికులందరికి వర్తింప చేయాలి. పనివారలందరిని పర్మనెంటుచేసి, వర్క్‌ఛార్జిడు, ఎస్. ఎం. ఆర్. మొదలగు వాటిని రద్దు చేయాలి. ప్రావిడెంటు ఫండు, గ్రాట్యూటీ మొదలైన సదుపాయాలన్నిటిని కలుగచేస్తూ, కార్మిక చట్టాలన్నిటిని వర్తింప చేయాలి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 17-7-58 తేదీన కార్మికుల జీతాల విషయంలో ఒక ప్రకటనను పత్రికలకు విడుదల చేసింది. అందులో కరువుభత్యంతో సహా కనీస జీతం రు. 50/- లు పనివారికి ఇవ్వబడుతుందని, ఇంతకు పూర్వం కరువుభత్యం పొందుతున్నవారందరికి అదనపు కరువు భత్యం రు. 6/- ఇవ్వబడుతుందని, ఈ అదనపు కరువుభత్యం రోజు జీతగాళ్ళకు, ఆల్ ఇన్ సేడ్ జీతంతీసేవారికి, తెలంగాణా ప్రాంతంలోని కొన్ని జిల్లాలలోనివారికి రాజమండ్రి పేపరుమిల్లు పనివారికి వర్తించదని తెలియజేశారు. ఇది 1-8-58 నుండి అమలులోనికి వస్తాయన్నారు.

ఈ హెచ్చింపును మాటికి 30 మంది కార్మికులు మాత్రమే అదీ నిపుణతలేని కార్మికులే పొందగలుగుతారు. ఇంతకు పూర్వంనుండే రూ. 6/- కరువు భత్యాన్ని పొందుతున్న తెలంగాణాలోని కార్మికులు, ఆంధ్ర ప్రాంతంలోని ఎల్టీసీ డిపార్టుమెంటులోని కొంతమంది కార్మికులు ఇంతకు పూర్వమే కరువు భత్యంతో కలిపి రూ. 50/- లు జీతం తీస్తున్నట్టయితే ప్రభుత్వ నిర్ణయంద్వారా వారికేమీ ముట్టదు. అంటే కాదు-ఆంధ్ర పేపరు మిల్లు కార్మికులకు; పి. డబ్ల్యు. డి. డిపార్టుమెంటులోను, హైడేసు డిపార్టుమెంటులోను ఆల్ ఇన్ రేటు జీతం తీస్తున్న అనేక వందలమందికి కూడ యీ అదనపు కరువుభత్యం రూ. 6/- ముట్టదు.

హనుమంతరావు కమిటీ రిపోర్టును ప్రభుత్వం ఇంతవరకు ప్రకటించలేదు. 17-7-58 న మాత్రం ఒక ప్రకటన చేస్తూ హనుమంతరావు కమిటీ సిఫారసులలోని ముఖ్యమైన భాగాలను నాలుగు పాయింట్లుగా తెలియజేసింది.

(1) కనీసవేతనం కరువుభత్యం మందలగు అలవెన్సులతో సహా రూ 60/- వుండాలి; (2) ఇంగులో కనీసజీతం రూ 24/- గాను, మిగతాది కరువుభత్యంగాను వుండాలి; (3) జీవిత పరిమాణాన్నిబట్టి కరువు భత్యాన్ని హెచ్చింపటంగాని, తగ్గించటంగాని చేయాలి; (4) పనివారి నందరిని నివిధ తరగతులుగా విభజించి, వారి జీతాలు పెంచాలి.

(ప్రభుత్వం ఇచ్చిన హామీల దృష్ట్యా ప్రభుత్వ పనివారలు, సమ్మె నోటీసు ఉప సంహరించుకుంటారన్న భరోసా కలిగి సమ్మె నివ్వలేదు.)

మెదరువాపు జబ్బులవల్ల ఇంతవరకు దేశంలో 288 మంది పిల్లలు మరణించారు.

పాక్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లు

ఒకే సమాఖ్యగా రూపొందాలని నూన్ సూచన

కరాచీ, ఆగస్టు 21

పాకిస్తాన్, ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్‌లు కలసి సమాఖ్యగా రూపొందితేనే శాంతియుతంగా వుండేందుకు సిద్ధమేనని పాకిస్తాన్ ప్రధాని ఫిరోజ్‌ఖాన్‌నూన్ నేటి రాత్రి యిక్కడ ఒక సందర్భంలో చెప్పారు.

ఈ మూడు దేశాల మధ్య సంయుక్త రక్షణ, విదేశాంగ విధానం ఏర్పడ్డానికికూడా పాకిస్తాన్ సుముఖమేనని నూన్ అన్నారు:

భారత – పాక్‌ల మధ్య చాలా కాలంగా తలెత్తుతున్న వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించవచ్చునని కూడా ఆయన పేర్కొన్నారు.

సరిహద్దు వివాదాన్ని సూర్చి చర్చలు జరిపేందుకు తాను వచ్చే నెలలో ఢిల్లీ వెళుతున్నానని నూన్ చెప్పారు. ఉభయ దేశాలమధ్య స్నేహపూర్వకమైన ఒప్పందంకుదురుతుందనే ఆశాభావాన్ని నూన్ వెలిబుచ్చారు. నదీజలాల పంపకంలాంటి సమస్యలు శాంతియుతంగానే పరిష్కరించబడాలని ఆయన అన్నారు. భారతదేశంతో అత్యంత స్నేహ సంబంధాలను ఏర్పరచుకోవాలనేది తన అభిలాష అని అన్నారు.

ఆంధ్ర శాసనసభ ప్రశ్నోత్తరాలు :

కోర్టులలో తెలుగుభాష

ఈ సమస్యను నిర్ణయించవలసింది కోర్టువారేనని మంత్రి ప్రకటన

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాద్, ఆగస్టు 21

తెలుగులో వ్యవహారాలను నిర్వహించడం అనేసమస్యను నిర్ణయించుకొనవలసినది కోర్టులేనని అసలు పరిపాలనారంగంలో ప్రభుత్వం తెలుగును ప్రవేశపెట్టడంలేదని మంత్రి బదిగితే కోర్టు వ్యవహారం తర్వాత మాసుకొనవచ్చునని నేడాంధ్ర శాసనసభలో శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్యగారి ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున రెవెన్యూమంత్రి సమాధానంచెప్పారు.

మరొక ప్రశ్నకు ఆయనే సమాధానం ఇస్తూ తెలంగాణా ఉద్యోగుల సౌకర్యాలు తమకు కూడా కావాలని ఆంధ్ర ఉద్యోగులంటున్నారనీ, కాగా వాటిని పరిశీలించడానికి కమిటీ నియామకం అవసరంలేదనీ చెప్పారు.

చెరుకు రైతులు వండే బెల్లానికి అమ్మకపు పన్ను మినహాయింపు అవసరంలేదని శ్రీ కాశిరెడ్డిగారి ప్రశ్నకు ఆర్థికమంత్రి సమాధానం చెప్పారు.

శ్రీ సుందరయ్య : బెల్లంపైన అమ్మకపు పన్ను మినహాయించేస్తున్నారు కాని దాన్ని ఉత్పత్తిదారునుంతి కాకవర్తకునినుంచి వసూలు చేయాలి. ప్రభుత్వం ఇలా ఒక ఉత్తర్వుకూడా చేసింది. కాని ఇప్పుడు మంత్రిగారి సమాధానంవల్ల కొంత గందరగోళం కలుగుతుంది. అందుకని ఆ ఉత్తర్వు విషయమై మంత్రిగారు వివరిస్తారా?

మంత్రి : ఉత్తర్వులో ఏంవుందో అలాగే జరుగుతుంది. అందులో మార్పులేదు.

తాలూకాల బదిలీ

ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు తాలూకాల బదిలీ విషయమై వచ్చిన ప్రశ్నకు రెవెన్యూమంత్రి సమాధానం ఇస్తూ జిల్లాల పునర్విభజన సమస్య ప్రభుత్వాలోచనలో వుందన్నారు. భద్రాచలం, తిరుపూరు, వెంకటాపురం తాలూకాలను కొంత ఖమ్మంలోను మరికొంత వరంగల్‌లోను కలిపే ఉద్దేశ్యం వుందనీ ఈ విషయమై కూడా ఆలోచిస్తున్నామనీ ఆయన అన్నారు.

శ్రీ పేట బాపయ్య : తిరుపూరు తాలూకాను ఏదో జిల్లాలో కలిపేముందు ఆ తాలూకా ప్రజల అభిప్రాయం తీసుకొంటారా?

మంత్రి: పేట బాపయ్యగారి అభిప్రాయం కనుక్కొంటే ఆ తాలూకా ప్రజలందరి అభిప్రాయం తెలుసుకొన్నట్లే.

ప్రశ్న : ఆ తాలూకాలలో రెండు నియోజకవర్గాలున్నాయి కాబట్టి ఇతర పార్టీల అభిప్రాయాలు కూడా కనుక్కుంటారా?

జవా: పేట బాపయ్యగారి అభిప్రాయం అంటే కాంగ్రెసు అభిప్రాయం కాదు. ఆయన ఆ తాలూకాలలో 30 సంవత్సరాలు అఖండమైన సేవ చేశారు.

శ్రీ పిల్లలమర్రి: అది ఖమ్మం జిల్లాకు చాలా దగ్గరలో వుంది కాబట్టి ఆ జిల్లాలో కలపడానికి యోచిస్తారా?

మంత్రి: ఏ జిల్లాలోనో మార్పు అవసరం వుంటేగాగ చూస్తాం.

శ్రీ పేట బాపయ్య: కొంత వర్గాందజిల్లాలో కొంత ఖమ్మం జిల్లాలో కలిపే విషయం ఆలోచిస్తారా?

మంత్రి: అదికూడా ఆలోచిస్తాం

పిల్లలమర్రి : మీ అవసరం అంటే కాంగ్రెసు ఉపయోగానికా పరిపాలనా సౌలభ్యానికా.

మంత్రి : ప్రభుత్వ ఉపయోగం కోసం – ప్రభుత్వం కాంగ్రెసుది.

సుందరయ్య : అంటే ప్రజల అభిప్రాయంతో ప్రమేయం లేకుండా కాంగ్రెసు అవసరాలకు తగినట్లు చేస్తారని భావించాలా?

మంత్రి : అలా అనుకోవద్దు.

శ్రీ దొడ్డా నరసయ్య (సి. డి. ఎల్. ఎఫ్.) గారడిగిన ఒక ప్రశ్నకు మునగాల పరగణాను ప్రత్యేకతాలూకాగా చేసేవిషయం ఆలోచనలో వున్నదనీ ఈ విషయంలో నల్లగొండ జిల్లా కలెక్టరు సూచన అందింది కాని కృష్ణాజిల్లా కలెక్టరు సూచన ఇంకా అందవలసివుందనీ మంత్రిగారు చెప్పారు.

కావలి కాలేజీ భవనాలకోసం 75 వేల గ్రాంటు మంజూరు చేసినట్లు శ్రీ ఎల్లమందారెడ్డిగారికి విద్యామంత్రి సమాధానం చెప్పారు. కొన్ని చిక్కులవల్ల గ్రాంటు బట్వాడలో జాప్యం జరిగినమాటనిజమేననిమంత్రి ఒప్పుకొన్నారు.

శ్రీ కాశిరెడ్డిగారు లేవనెత్తిన ఒక ప్రశ్నకు న్యాయశాఖామంత్రి సమాధానంఇస్తూ చట్టాలను తెలుగులో అనువదించడంవల్ల ధనవ్యయంతప్ప మరేమీ ఫలితం వుండదనీ జాతీయ చట్టాలను అనువదించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదనీ చెప్పారు.

మోసుకూరు, ఆత్మకూరు స్థానాలకు ఎన్నికల్లో అభ్యర్థులకట్టిన ధరావతులను వారి అనుమతితోనే తిన్న మొత్తాలు పాడుపుళ్ళోసం జమకట్టామని మంత్రి యిచ్చిన సమాధానంపై శ్రీ రా. రామచంద్రారెడ్డిగారు సవాలు జేశారు అవినయం సరిదిద్దుతామని మంత్రి జవాబుచెప్పారు.

చేనేత బోర్డుకు ఫలానావారిని నియమించాలని ప్రతిపక్షంవారు సూచిస్తే అవినయం ఆలోచిస్తామని చిన్న పరిశ్రమల మంత్రి శ్రీ తరకంతరావుగారు సుందరయ్యగారికి చెప్పారు. ఈ బోర్డు కాంగ్రెసువారి ఉపసంఘంగావుందని అంతకుముందు శ్రీ పిల్లలమర్రి విమర్శించారు.

అంబరుచర్లా కేంద్రంలో జనపట్టయిఫండుకోసం మాత్రమే ఎగబడుతున్నారనీ, తరిఫీదు అనంతరం చర్లాలు మూసివేయబడుతున్నాయనీ, ఇందుకు తగు చర్యలు వైకొంటామనీకూడా మంత్రిగారు తెలియజేశారు

మూర్యాపేట ఖమ్మంలైనులో చీలకల్లు, మూచర్ల తాలూకాల ఎర్రగడ్డలకు ఈ వేసవి మార్చ్ ఖండంనుంచి విద్యుత్ సరఫరా చేస్తామని శ్రీ మందపాటి కాశిరెడ్డిగారి ప్రశ్నకు ఇరిగేషన్ మంత్రి తరపున విద్యామంత్రి సమాధానం చెప్పారు

శ్రీ బస్వారెడ్డి శంకరయ్యగారు అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి సమాధానం చెప్పుతూ వి. ఆర్. కాలేజి కమిటీ, ఏర్పడవలసి వుందనీ తిరుపతి యూనివర్సిటీవారు త్వరలోనే ఎన్నికలు జరిపించగలరనీ చెప్పారు ఎన్నికలు 1948 లో జరిగాయనీ, అయితే కొత్తపాలకవర్గ ఎన్నిక జరగవలసి వుందనికూడా ఆయన చెప్పారు.

శ్రీ నరసింహమూర్తి (కాం) అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి సమాధానం ఇస్తూ కాకినాడ వి. ఆర్ కాలేజీని ప్రభుత్వం తీసుకొంది కాని దానికింకా చట్టం మాద్ర పడనందున మరమ్మత్తులను చేపట్టలేదన్నారు. కాలేజీ పేరుతో బ్యాంకులోగల లక్ష రూపాయల్లోంచి 70 వేల రూపాయలను ప్రభుత్వం కాలేజీని స్వాధీనం చేసుకొనే ముందు కిరస్పాండెంటు తీసుకొన్నాడన్న సంగతి తనకు తెలియదని కూడా మంత్రిగారు సమాధానం చెప్పారు.

తంతిరపాలాశాఖ పొదుపుధ్యేయాన్ని పెంచడానికి వీలుగా దానిని పునర్నిర్మించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందని లోక్‌సభలో మంత్రి తెలిపారు.

ప్రణాళికా సంఘ సూచనలకు ఆంధ్ర బిల్లు విరుద్ధం

భూకమతాల పరిమితి బిల్లుపై శాసన మండలిలో శ్రీ కొల్లా వెంకయ్య విమర్శ

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాద్, ఆగస్టు 21

భూమి కమతాల బిల్లును శాసనసభవారు సిఫారసుల సంఘానికి సమర్పించినతరువాత శాసనమండలివారు ఆ బిల్లుపై చర్చను మొదలుపెట్టారు.

శ్రీతిపక్షం తరపున శ్రీ కొల్లా వెంకయ్యగారు చర్చకు ఉపక్రమిస్తూ ఈ బిల్లు ప్రణాళికా సంఘం వారిఆమోదాన్ని పొందిందని రెవెన్యూ మంత్రి చెప్పిన విషయాన్ని ఖండించారు. భూ సంస్కరణలవిషయంలో ప్రణాళికా సంఘంవారు చెప్పిన అంశాలను ఆయన చదివి వినిపించారు. కమతాల పరిమితి విషయంలో ప్రణాళికమంత్రి శ్రీ నందా ఇటీవలచేసిన భాగాలను ఆయన పేర్కొన్నారు. భూసంస్కరణల ఆశయం వ్యవసాయ కూలీలకు భూమి పంపిణీ అని కేంద్ర ప్రణాళికా మంత్రి అంటూవుంటే అది కాదని ఆంధ్ర రెవెన్యూ మంత్రి అనడం చాలా విడ్డూరంగా వుందన్నారు.

రు. 3600 నికరాదాయం రు. 4800 మొత్తం ఆదాయానికి సమానమనివుంది. ప్రణాళికాసంఘం వారి సిఫారసుల్లో పట్టిన బయట్ల ప్రసక్తే లేదు కాని భూమిలో మూడవవంతు దీర్ఘ ఉండవచ్చునని ఈ బిల్లులో వుంది.

బినామీపట్టాలను దృష్టిలోవుంచుకోవాలని ప్రణాళికా సంఘంవారు హెచ్చరించారు ఈ బిల్లులో ఆప్రసక్తి లేదు.

కుటుంబానికి రు. 5400 పరిమితి అని మంత్రిగారు చెప్పారు. కాని మంత్రిగారి కుటుంబం చాలా విచిత్రమైనది. కుటుంబంలోని ప్రతివ్యక్తి రు 5400 పరిమితి వరకు వుంచుకొనే విచిత్ర కుటుంబం అది.

రు. 72000 ఆదాయంవచ్చే భూమి వుంచుకోవచ్చునని చెప్పుతున్న ఈ బిల్లు ప్రణాళికాసంఘం సూచనలకు అనుగుణంగావుందంటున్నారు. అని మనలను నమ్మమంటున్నారు!

పుట్టినవారు పుట్టకోయేవారి పేర వ్రాసిన కాగితాలపై మాద్రపేసి అది కమతం ఏర్పడడానికి దారితీస్తుందని నమ్మమంటారా?

సూటికి 52 శాతంలుగావున్న వ్యవసాయ కూలీలకు ఎంతోకొంత భూమి దొరకితే తప్ప అధికాహారోత్పత్తి సాధ్యంకాదు అని శ్రీ కొల్లా వెంకయ్యగారన్నారు.

శ్రీ రమణోత్తమరావు (కాంగ్రెసు) ప్రభుత్వం తలపెట్టిన మొత్తం 11 చట్టాలలో ఇదొకటి అన్నారు. ఆంధ్ర – తెలంగాణా ప్రాంతాలలో [illegible] లండరాదన్నారు. ఏ సంస్కరణకైనా వ్యవసాయ వైపుణ్యాం పెరగడం ప్రధానాంశంగా వుండాలన్నారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఈ బిల్లు మధ్యేమార్గంగా చక్కగా వుందన్నారు.

శ్రీ ఆర్. రామలింగరాజు (కాం) భూస్వాములు కష్టించి ఆర్జించిన భూమిని లాక్కొనడం దురన్యాయం అన్నారు.

శ్రీ డి. వి. సుబ్బరాజు (స్వ) ఈ అరకొర బిల్లుకన్నా సమగ్రబిల్లును తెస్తే బాగుండేదన్నారు. ఇతర ఆదాయాలకుకూడా పరిమితి పెట్టాలన్నారు. ఈ బిల్లువల్ల ఎవరికి ఉన్న భూములు పోవు కొత్తభూములరావు అన్నారు.

శ్రీమతి జాస్తి సీతామహాలక్ష్మమ్మ (స్వ) శ్రీల ఆస్తి హక్కుల ప్రసక్తే యీ బిల్లులో లేదనీ, ఇది చాలా అన్యాయమనీ అన్నారు.

శ్రీ సిద్దారెడ్డి (కాం) రాయలసీమలో వ్యవసాయ ఖర్చులు కొంగా కెరిబోయాయన్నారు.

సీలింగు న్యాయంగా వుందని శ్రీ డి. రామచంద్రరావు(కాం)అన్నారు.

అంతట శాసనమండలి రేపటికి వాయిదా పడింది.

భూకమతాల బిల్లుపై శాసనసభ చర్చ

హైద్రాబాద్, ఆగస్టు 21

భూకమతాల పరిమితిబిల్లుపై రెవిన్యూమంత్రి కళా వెంకట్రావుగారు శాసనసభలో జవాబివ్వడానికి పూర్వం శ్రీ ఎస్. ఎం. లింగం (హరిజన-కాం) ప్రసంగిస్తూహరిజనులందరికీ తలా రెండెకరాల భూమి ఇస్తే ఇష్టమున్న ప్రత్యేక సౌకర్యాలన్నింటినీ వదులుకొంటామన్నారు.

ఈబిల్లురాకపోతేభూమికొద్దిమంది దేశంలో చేరి రైతులు జానాబాభపడి వ్యవసాయకూలీలుగా మారివుండే వారని శ్రీ పేట బాపయ్యగారన్నారు.

ఇప్పుడు భూస్వాము లాక్రమించుకొన్న బీళ్ళుకూడా ఈ సీలింగులో కలుపుతారా అని అడిగారు.

మొత్తం రాష్ట్రాన్నికంతటికీ 3600 రూపాయలనికరాదాయంగల భూమిని సీలింగుగా నిర్ణయించాలని డాక్టర్ చెన్నారెడ్డిగారు సూచించారు. సమగ్రమైన భూసంస్కరణల చట్టం తేవాలని ఆయన కోరారు.

శ్రీ రత్న సభాపతి (సోషలిస్టు) చర్చను ముగిస్తూ 57 లక్షల వ్యవసాయకూలీలకు ఒక దారి తెన్నూ చూపడానికి అనువైన సమగ్ర చట్టం తేవాలన్నారు.

సీలింగును రూ పాయలలో ఎందుకు నిర్ణయించారు అని ఆయన అడిగారు. దీనివల్ల జాప్యం ఎక్కువ అవుతుందనీ, అసమానతలు తొలగబోవనీ ఆయన అన్నారు.

భూస్వామికి పరిహారం చెల్లించవలసిన అవసరం లేదని ఆయన అన్నారు.

అంతట సభ మర్నాటికి వాయిదా పడింది.

సోవియట్ సంస్కృతి పట్ల అమెరికన్ ప్రజల ఆసక్తి

మాస్కోలో పాల్ రాబ్సన్

మాస్కో, ఆగస్టు 21

అమెరికాలో అనేకమంది ప్రజలు సోవియట్ యూనియన్ అన్నా, దాని సంస్కృతి అన్నా ఎంతో ఆసక్తి కనపరుస్తున్నారని ప్రఖ్యాత నీగ్రో గాయకుడు, శాంతికాముకుడైన పాల్ రాబ్సన్ నేడిక్కడచెప్పారు.

ఆయన సతీమణి ఎస్లాండా, రాబ్సన్ విశేషాలతో "సోవియట్ స్నేహ, సాంస్కృతికసంబంధాలసంస్థ"ను కలుసుకొని సంభాషించవలసిందిగా వైవిధంగా పేర్కొన్నారు

మాస్కోలో వుంటే తన స్వంత కుటుంబం మధ్యలో వేవున్నట్లు తనకు గోచరిస్తోందని రాబ్సన్ అన్నారు.

రేడియో

ఆదివారం - ఆగస్టు 24

విజయవాడ

ఉదయం: 7-15 అంబికాపుత్రి సోదరులు: నాదస్వరం; 7-45 సంగీత శిక్షణ; 8-30 అమరవాణి సంస్కృతి కార్యక్రమము, రఘువంశ కావ్యపఠనము (9 వ సర్గ); మధ్యాహ్నం: 1-ఎ ఐ ఆర్ వాద్యబృందము; 2-0 సుగమ సంగీత్; 2-20 ఆటవిడుపు0 పిల్లల కార్యక్రమము (మద్రాసునుండి రిలే); సాయంత్రం: 6-15 గ్రామస్థులకు; 7-15 గ్రామస్థులకు; 7-30 ఉభయభాషలలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు: 8-0 బలిజేపల్లి రామకృష్ణ; 8-45 శాస్త్రీయ సంగీతము; 9-30 (హైద్రాబాదు రిలే) పేటూరు ఆనందమూర్తి; 9-45 జానపదులు; 10-0 బలిజేపల్లి రామకృష్ణ: 10-30సమాప్తి.

హైద్రాబాద్

ఉదయం: 10-20 ఆర్. హనుమంతరావు: గీతాంజలి; 10-30 నోరి నాగభూషణం: వయోలిన్; 11-0 సి.హెచ్. భీమశంకరరావు; మధ్యాహ్నము: 12-30 చిత్రజగత్; 1-45 ఎన్. కేశి: వేణువు; 2-20 (మద్రాస్ నుండి రిలే); సాయంత్రము: 6-15 గ్రామసీమ- ఛత్రపతి శివాజీ (బుర్రకథ) పుట్టా సుబ్బారావు, బృందం; 7-15 గ్రామసీమ - ఛత్రపతి శివాజీ (బుర్రకథ తరువాయి);7-30సి.హెచ్. భీమశంకరరావు; 8-50 'రేడియో వార్తావాహిని; 9-30 రసమయి, శ్రీనాథునితో దేశాటనము; 10-0 నోరి నాగభూషణం: వయోలిన్; 10-30 సమాప్తి.

మద్రాసు (బి)

ఉదయము: 8-30 (విజయవాడ నుండి రిలే); మధ్యాహ్నము: 1-40 గీతాశాస్త్రం; 2-0 వీణ: 2-20 ఆటవిడుపు - పిల్లల కార్యక్రమము; సాయంత్రం: 6-15 గ్రామస్థులకు; 7-15 గ్రామస్థులకు; 7-30 సంధ్యాగానం; 7-45 ఎస్. జ్ఞానాంబాళ్: 8-45 సంగీత్; 9-30 (హైదరాబాదునుండి రిలే); 9-45 ఎ. వి. కాలనుబ్రహ్మణ్యం; 10-30 సమాప్తి.

ఖజారు ధరలు

(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

	విజయవాడ, ఆగస్టు 22	
మేలిమి: పుట్టా	108	4 0
మూస	108	4 0
వరసు	73	4 0
కెండి: 100 తులములు	182	8 0
తులము	1	14 0
ధాన్యం ధరలు		
24 నెంబరు కొత్తది రు	28	0 0
వంకనన్నాలు	26	8 0
12 నెంబరు	26	0 0
అక్కుర్లు	25	8 0
తమలపు	25	0 0
కొనాయిలి	25	0 0
బియ్యం ధరలు		
24 నెంబరు (కొత్తది) రు.	70	0 0
వంకనన్నాలు	62	0 0
12 నెంబరు	59	0 0
అక్కుర్లు	58	0 0
తమలపు	58	0 0
కొనాయిలి	57	8 0
అవరాల ధరలు		
మినపబుడ్డలు 240 పౌ॥	48	0 0
రంపులు	46	0 0
నల్లపెసలు (మూటాడి)	64	0 0
పచ్చపెసలు 280 పౌ॥	68	0 0
పచ్చపెసలు (మెట్టది)	54	12 0
కందులు (పేళాలి)	48	0 0
,, (పంబాలు)	44	0 0
శనిగలు (90పౌనులు)	28	0 0
పులగలు	44	0 0
ఆముదాలు	45	0 0
తంచదార (తయ్యారు)	104	8 0
కొబ్బరిబూరు దళ్ళా	89	0 0
కొబ్బరి బుడ్డలు 10-4-0	12	8 0
తెల్లం ,, 8-4-0	6	0 0
బుర్ర ,, 16-0-0	18	0 0
పీచుల్లి ,,	2	4 0
తింతసంకు ,, 5-0-0	6	8 0
పప్పులబూరె ,,	88	0 0
బేరుశనగపప్పు 177 పౌ॥		
జగ్గయ్యపేట	67	0 0
,, కోదాడ	67	8 0
మూడు మణుగు	17	9 0
,, కేజీ 160 పౌనులు	20	14 0
కొబ్బరినూనెలు 1000 పౌ॥	188	0 0
నంచులు 100	100	0 0
డిటో ఫార్వర్డు ఆగస్టు	98	8 0
తవుడు	9-0 0	10 0 0

ప్రజలలో ద్వితీయ ప్రణాళిక ప్రచారంచేసే నిమిత్తం ఆగస్టు 25 నుండి కడలూరులో ఒక ప్రదర్శన ఏర్పాటు చేయబడుతుంది.

"కేరళలో ప్రశాంతతకు అంతా కృషిచేయాలి"

విదేశాల పర్యటననుంచి తిరిగి వచ్చిన న్యాయశాఖామంత్రి శ్రీ కృష్ణయ్యర్ విజ్ఞప్తి

తిరువనంతపురం, ఆగస్టు 20

స్టాక్‌హోమ్ శాంతి మహాసభకు హాజరై, తిరిగివస్తూ ఢిల్లీలో తాను ప్రధాని నెహ్రూను కలుసుకొని, సమాలోచించినట్లు కేరళ న్యాయ మంత్రి శ్రీ కృష్ణయ్యర్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ చెప్పారు.

కేరళలో పరిస్థితులను గురించి న్యాయ విచారణ జరపాలన్న తలంపు తమకు వున్నట్టు శ్రీ నెహ్రూ గారనీ, కేంద్ర హోంమంత్రి శ్రీ పంత్ గారనీ, తనతో మాట్లాడిన సందర్భంలో ఖండనప్రాయంగానైనా వెల్లడించ లేదని శ్రీ కృష్ణయ్యర్ అన్నారు.

కేరళలో విద్యార్థుల అశాంతి ఆందోళనకూ, కాంగ్రెసుకూ ఎట్టిసంబంధం లేదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో చెప్పినట్లు తనకు తెలిసిందని అయన చెప్పారు. విద్యార్థుల ఆగడాలను కేరళ కాంగ్రెసు నాయకులు ఖండించారని కూడా ఢిల్లీలో కొందరు తనకు చెప్పినట్లు శ్రీ కృష్ణయ్యర్ అన్నారు.

తన యూరప్ పర్యటన విశేషాలనుకూడా శ్రీ నెహ్రూకు వివరించినట్లు శ్రీ కృష్ణయ్యర్ వెల్లడించారు.

కేరళలో పరిస్థితులను ప్రస్తావించి ఆయన ఇలాఅన్నారు:

"జరిగిందేదో జరిగిపోయింది. గతాన్ని విస్మరించి, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటంలో అంతా కృషిచేయాలి. ఒకవేళ ఎవరికైనా యేవైనా అసంతృప్తి వుంటే, దానిని వెల్లడించటానికి శాంతియుతమైన, హుందాతనంతో కూడిన ప్రదర్శనలు జరుపుకోవచ్చు. హింసాచర్యలను నిరసించవలసిన బాధ్యత అందరిపైనా వుంది. సదాశయ సాధనకు కూడా హింసాపద్ధతి పనికిరాదు. వెన్నకుదెబ్బ తీయాలన్న దృష్టితోగానీ, ఇతరుల చర్యలకు రెచ్చిపోయిగానీ దౌర్జన్యాలకుఎవరూ దిగరాదని శ్రీ కృష్ణయ్యర్ చెప్పారు.

కేరళలో రాజకీయ, ఆర్థిక కార్యకలాపాలు యథేచ్ఛగా సాగటానికి ప్రశాంత వాతావరణం నెలకొల్పటంలో వివిధ రాజకీయ పార్టీలు, పత్రికలు చేయూతనివ్వాలనీ, సహకరిస్తాయనుకుంటానని ఆయన అన్నారు. కేరళలో ప్రశాంతి పరిస్థితులు నెలకొంటే, ప్రధాని నెహ్రూ అమితమైన సంతోషం పొందగల రనటంలో తనకు ఎట్టి సందేహం లేదన్నారు.

విదేశాలలో భారతదేశ వైదేశిక నీతిని అమితంగా మెచ్చుకొంటున్నారని శ్రీ అయ్యర్ చెప్పారు.

బంజర్లు పంపకం గురించి రాష్ట్రాలకు కేంద్ర ఆదేశం

లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుని ప్రశ్నకుసమాధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 19

భూమిలేని పేదలకు బంజరు భూములు పంచిపెట్టాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించిందా అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఉద్దరాజు రామం అడిగినప్రశ్నకు ఈనెల 12 వ తేదీన లోక్ సభలో ఆహార, వ్యవసాయ శాఖామంత్రి వ్రాతమూలకంగా సమాధానం యిస్తూ యిలా తెలియజేశారు:

"తమకు రాష్ట్రాలలో సాగుకు లాయకీగా పెద్దగా పడివున్న విశాల భూఖండాలను పంచివేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాం. ఈ భూములను సాగులోనికి తీసుకురావడానికి, ఖండాంతరాల విడదీసి ఇటర్ మీటులను ఏర్పరచడానికి ఈ చర్య తీసుకోవలసిందని తెలిపాము. ఈ భూములలో ప్రజలకు పంచి సాగుచేయడానికి సమర్థంగా వున్న భూమిలేని వ్యవసాయ కూలీల సంఖ్యను తమకు తెలుపవలసిందని తెలిపాము. బంజరుభూముల గురించి, సాగుకు గురించి అనువైన పథకాలను తయారుచేసే ఆర్థికసహాయం నిమిత్తం కేంద్రానికి తెలియపరచవలసిందని కూడా రాష్ట్రాలకు తెలియజేశాం."

భగవాన్ ప్రెస్ కార్మికుల సమ్మె

నెల్లూరు, ఆగస్టు 17

నెల్లూరులోవున్న ప్రెస్సులన్నింటిలోకి పెద్దదయిన భగవాన్ ప్రెస్సులో ఈ నెల 13 వ తేదీ నుండి సమ్మె జరుగుతున్నది.

సమ్మెకు సానుభూతిగా నెల్లూరు నగర ప్రెస్‌వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ సాయంకాలం తిప్పరాజు నగరంలో బహిరంగసభ జరిగింది. శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

లిక్కిన ప్రెస్సులలో కంటె భగవాన్ ప్రెస్‌లోజీతాలు చాలాతక్కువగా వున్నాయి కాబట్టి ఇంక్రిమెంట్లు కావాలని కార్మికుల కోరుతున్న కోర్కె న్యాయమైనదేనని, ఈ కోర్కెను అంగీకరించి మేనేజ్‌మెంటు సమ్మె పరిష్కారానికి పూనుకోవటం మంచిదని శ్రీ వి. వెంకటేశ్వర్లు, శ్రీ సి. వి. నరసింహం, శ్రీ పి. రామకోటయ్యగారు, శ్రీ ధర్మసేకుల నరసింహంగార్లు కోరారు.

యూనియన్‌వారు ప్రెస్ యజమానితో జరిపిన సంభాషణలు, లేబర్ ఆఫీసరు వద్ద జరిపిన సంప్రదింపులు ఎలా విఫలమైనదీ శ్రీ గోవిందస్వామి, శ్రీ బుచ్చయ్యగార్లు వివరించారు.

సీనియారిటీ ప్రకారం ఉద్యోగాలివ్వకపోతే సమ్మె

గూడూరు మునిసిపల్ కార్మికుల నిర్ణయం

గూడూరు, ఆగస్టు 20

కాంట్రాక్టుపద్ధతిన మున్సిపల్ కమీషనరు సుబ్రహ్మణ్యేశ్వరరావుగారు సీనియారిటీ ప్రకారం ఉద్యోగాలు యివ్వకుండా కానిటరీ ఇన్‌స్పెక్టరుగారు సూచించిన ప్రకారమే ఉద్యోగాలయిస్తూ సీనియారిటీ కలిగిన కార్మికులకు అన్యాయం కలిగించి నందులకు కమీషనర్ చర్యలను నిరసిస్తూ గూడూరు మునిసిపల్ కార్మికుల సమావేశంలో తీర్మానించారు.

ఈ సమావేశానికి మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ సి. హెచ్. వెంకయ్యగారు అధ్యక్షతవహించారు.

ఈ సందర్భంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ సి. సిద్దయ్య నాయుడు గారితదితర కొంతమంది కౌన్సిలర్లు, సంఘ కార్యకర్తలు, కార్మికులు పలు మార్లువెళ్ళి కార్మికులకు జరిగిన అన్యాయాన్ని వివరించినప్పటికి చైర్మన్ శాలయాపనచేస్తూ వచ్చినందున కార్మికులు తప్పనిసరిగా సమ్మెచేయ తలపెన పరిస్థితులేర్పడుతున్నవి.

ఆగస్టు 21 వ తేదీ లోపల సీనియారిటీప్రకారం కార్మికులను పనిలో పెట్టుకోవాలని కోరారు. ఆగస్టు 15 తేదీ మధ్యాహ్నంనుంచి అర రోజు సెలవుయిచ్చి జీతం పట్టుకొన్నారు. ఆ జీతంకట్టేస్తే యివ్వాలని కోరారు. ఈ రెండు కోర్కెలు 27 వ తేదీ లోపల నెరవేర్చకపోతే సమ్మె చేయాలని తీర్మానించారు.

జగ్గయ్యపేట బోర్డు ఎన్నికల ఫలితాలు

పౌరసంఘానికి సగంసీట్లు

జగ్గయ్యపేట, ఆగస్టు 15

జగ్గయ్యపేట పంచాయితీ బోర్డు ఎన్నికలలో అన్ని రాజకీయపార్టీలు, వ్యక్తులు కలిసి ఏర్పాటుచేసిన పౌర సేవా సంఘానికి సగంసీట్లువచ్చాయి.

జగ్గయ్యపేట పంచాయితీ బోర్డు యిన్నికలు ఈనెల 16 న జరిగినవి. గ్రామాభివృద్ధికి కాంక్షించే అన్ని రాజకీయపార్టీలు, వ్యక్తులు కలిసి గ్రామ సేవాసంఘంగా యేర్పడి పోటీ చేశారు. క్రొత్తగా కాంగ్రెసులోచేరిన శ్రీ సామినేని విశ్వనాథం వర్గంవారు "యేరుగుమూర్కు" గుర్తు పెట్టుకొని కాంగ్రెస్ కండాలతో కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటుఇవ్వకుని ప్రచారం చేశారు.

పౌర సేవాసంఘము అభ్యర్థులు శ్రీయుతులు పెలపకుంట్ల మల్లికార్జునరావు, కర్నాటి లక్ష్మీనారాయణ, అలూనపురి రాజయ్య, ఘంటా పోతు వెంకటేశ్వర్లు, కంజుల వెంకట్రావు రెడ్డి, నోముల సుబ్బయ్య, తిలకాచినపాన కాలుగార్లు ఎన్నికయ్యారు. విశ్వనాథవర్గమువారు శ్రీయుతులు జి. వి. ఆర్. సుబ్బారావు, సామినేని విశ్వనాథము, కుమ్మెత పుల్లయ్య, మహ్మద్ రఫుద్దీన్ బేంబవరపు నాగేశ్వరరావు, మామిడిబత్తుల గోపాలం, జమ్మి పుల్లయ్య (రిజర్వుడు) ఎన్నికయ్యారు. ఇరుపక్షాలకు చెరియేడు సీట్లు తగ్గాయి. శ్రీ అభ్యర్థి విమర్శనములో లాటరీ తీయవలసివస్తుంది. 2వవార్డులో గౌరవరం వాట్లు చేర్చారని అభ్యంతర పిటీషను పెట్టారు.

పంచాయితీబోర్డులో ప్రతిష్టంభన యేర్పడినందున మరుసటి 9 రోజులపాటు క్రింద రద్దుచేసిన విషయము పౌరులకు విదితమే.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

రాజమండ్రిలో ప్రభుత్వ పనివారల సభ

రాజమండ్రి, ఆగస్టు 20

ఆగస్టు 27 వ తేదీనుండి ప్రభుత్వ పనివారల సమ్మె కారణాలను తెలియచేయటానికి, ప్రజల సహకారాన్ని పొందటానికి రాజమండ్రి పట్టణానికి చెందిన ఆంధ్రచేపరుమిల్లు వర్కర్స్ యూనియన్, భవశేశ్వరం బ్రాంచి పి. డబ్ల్యు. డి. వర్కర్స్‌యూనియన్, రాజమండ్రి బ్రాంచి ఆంధ్ర ప్రభుత్వ ఎలక్ట్రికల్ ఎంప్లాయీస్ యూనియన్‌ల ఆధ్వర్యాన నిన్న సాయంత్రం శ్రద్ధానందఘాట్‌లో బహిరంగసభ జరిగింది. ఆంధ్ర చేపరుమిల్లు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎం. చంద్రశేఖరంగారు సభకుఅధ్యక్షత వహించారు.

అధ్యక్షులు ప్రభుత్వ డిపార్టుమెంటు పనివారలు తమ కోర్కెలు మన్నించాలనీతంగరవుధర్మం ఉద్యోగ భద్రత మొదలగుకాటి సాధనకు అన్నివిధాలా ప్రయత్నాలుచేసి విఫలమైన తరువాతనే సమ్మెకు పూనుకోవలసివచ్చిందని, ఈ సమ్మెకు కారణం ప్రభుత్వయొక్క నిర్లక్ష్యమేనని తెలియజేస్తూ ఆగస్టు 27 వ తేదీనుండి జరిగే ప్రభుత్వ పనివారల సమ్మెను అన్నివిధాలా జయప్రదంచేసి పట్టణ ప్రజలకు, కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర పి. డబ్ల్యు. డి. వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. రమణయ్య, రాజమండ్రి మైనేజ్ వర్కర్స్, యూనియన్ కార్యదర్శి: శ్రీ పోతా బత్తుల వెంకట్రావు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధి శ్రీ సుందరరావు, ఆంధ్ర పి. డబ్ల్యు. డి. వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ప్రభాకరచౌదరి, స్టేట్ బి.ఎన్.టి. వర్కర్స్‌యూనియన్ ప్రధాన కార్యదర్శి: శ్రీ జి. ఎస్. కాలాబీదాస్ గార్లు ఈ సభలో మాట్లాడారు.

సీతారాంపురం విద్యుచ్ఛక్తి పనివారి సమ్మె నిర్ణయం

తేలప్రోలు, ఆగస్టు 21

కృష్ణకరంతాయాగానికారాంపురం స్టేమన్ ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు పనివారు నిన్న సమావేశమై 27 వ తేదీనుండి జరిగే సమ్మెలో పాల్గొనాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

[illegible] కార్మికులకు యజమానులు ప్రతివారం అనగా శనివారం పాయంత్రం జీతాలు చెల్లించే పద్ధతిని అమలు [illegible]

25% మార్కులు వచ్చివుంటే ఇంటర్ తప్పినప్పటికి డిగ్రీకోర్సుకు అర్హులే

విజయవాడ, ఆగస్టు 19

ప్రతి పాస్టులోనూ నూటికి 25 మార్కులకు తక్కువ కాకుండా వచ్చివుంటే, గతంలో ఇంటరు మీడియట్ పరీక్షల్లో తప్పిన విద్యార్థులందరూ మూడేళ్ళ డిగ్రీ కోర్సులో చేరడానికి అర్హులుగా ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు ఇటీవల నిర్ణయించారు.

జూలై 19 వ తేదీ 'నిజాలాంధ్ర' దినపత్రికలో ప్రచురింపబడిన రాష్ట్ర విద్యార్థిఫెడరేషన్ కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణరావు లేఖకు సమాధానంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార కార్యాలయం అసిస్టెంటు డైరెక్టరు ఈ విషయాన్ని తెలియజేశారు.

విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి తన లేఖలో ఇలా వ్రాశారు: "ఇప్పుడు కళాశాలాధికారులు 1958 మార్చి ఇంటర్ పరీక్షలకు కూర్చొన్న వారికేగాని, 1958 కి పూర్వం పరీక్షకు కూర్చొని తప్పి ప్రతి పబ్లిక్షల్లోనూ 25 శాతము మార్కులు తెచ్చుకొన్న వారికి మూడుసంవత్సరాల డిగ్రీ కోర్సులో చేరేందుకు అవకాశంలేదని తెల్పుచున్నారు. ఇది ఉన్నత విద్యను కొనసాగించదలచుకొన్న విద్యార్థులకెంతో నిరాశకలిగించింది...ఎప్పుడు తప్పినా వివిధ పబ్లిక్షల్లో 25 శాతము మార్కులు వచ్చిన విద్యార్థులందరికీ మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులో చేరే అవకాశం కల్పించవలసిందిగా విద్యార్థి ఫెడరేషన్ కోరుతోంది."

రాజమండ్రిలో సీతారాం మైకా గనిలో మరలసమ్మె?

గూడూరు, ఆగస్టు 20

ఆంధ్రప్రదేశ్ మైకా వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం బుధవారంనాడు పైడాపురంలో 17 వ తేదీ శ్రీ సి. సి సుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగింది.

సెప్టెంబరు నెల 8 వ తేదీలోపల ఈ గ్రామ కోర్కెలను సీతారాంమైకాగని యాజమానులు అమలు జరుపకపోతే కార్మికులు సమ్మె చేస్తారని హెచ్చరిస్తూ తీర్మానించారు.

సీతారాంమైకాగనిలో జూలై 1 వ తేదీవరకు నిలివేసిన 18 మంది కార్మికులను తిరిగి పనిలో చేర్చుకోవాలి. నిలవని రోజులకు జీతం పట్టివివ్వాలి. నిజమైన కర్రీకూలీ కార్డులమీద వ్రాసి కంటూరే సర్వీసుకార్డులు కార్మికులకందచేయాలి. మైనింగ్ ఆక్టుప్రకారం 1952,53, 54, 55, 56 వ సంవత్సరాలలో కొంతమందికి, 1957 లో అందరికీ బోనస్ యివ్వాలి. [illegible] కూలీరేటు పట్టివివ్వాలి. [illegible] తీరాలు యివ్వకుండా 4 లేక 6 నెలలకొకసారి ఇస్తున్నారు.

ఇంకనులవ కార్మికులు రూపాయ [illegible]

చిన్న పత్రికలకు న్యూస్ ప్రింట్ సరఫరా

విజయవాడ, ఆగస్టు 19

న్యూస్‌ప్రింటు విషయంలో భారత ప్రభుత్వ నూతన పథకం 1958 అక్టోబరు 1 వ తేదీనుంచి అమలులోకి వస్తుందని, ఆ పథకం వివరాలను కొద్దిరోజులలోనే తెలియజేస్తామని ఎగుమతుల నియంత్రణ మరియు కంట్రోలరు జాబు వ్రాసినట్లు విజయవాడ పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షుడు శ్రీ తుర్లపాటి వెంకటకుటుంబరావుగారు వ్రాస్తున్నారు.

సర్వరావుపేట కౌన్సిలర్ రాజీనామా

నర్సరావుపేట, ఆగస్టు 20

నర్సరావుపేట మునిసిపల్ కౌన్సిలరు శ్రీ కాకుమాను వీరారెడ్డి తన కౌన్సిల్ సభ్యత్వానికి ఈనెల 19 వ తేదీ రాజీనామా యిచ్చారు. రాజీనామాను చైర్మన్ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

గుడివాడ మునిసిపల్ కార్మికుల సమావేశం

గుడివాడ, ఆగస్టు 18

నిన్న సాయంత్రం గుడివాడ మునిసిపల్ కార్మికసంఘ సర్వసభ్యసమావేశం శ్రీ దలాయి పోలయ్యగారి అధ్యక్షతన జరిగింది. 200మంది కార్మికులు హాజరైనారు.

హనుమంతరావు కమిటీ చెప్పినట్లు కార్మికులకు 56 లు అనులజరుపాలని అనడంగా 55 మంది కార్మికులను నియమించాలనీ, శ్రీ, పురుషులకు సరిసమానమైన పనికి సమానవేతనం యివ్వాలనీ తీర్మానించారు.

విలేఖరులకు కొన్నిసూచనలు

విశాలాంధ్రకు వార్తలు పంపుతున్న విలేఖరులు, ఇతరులు క్రింది సూచనలు గమనిస్తారని ఆశిస్తున్నాం.

1. వార్తలో పేర్కొనే గ్రామాలు ఏ తాలూకాలోనివో తప్పకుండా తెల్పాలి.

2. కాగితానికి ఒక వైపు మాత్రమే వ్రాయాలి; అక్షరాలు స్పష్టంగానూ, పంక్తులు దూరదూరంగానూ ఉండాలి.

3. వార్తవైన "ప్రచురణార్థం" అని వ్రాసి, కవరు అంటించకుండా బుక్‌పోస్టు ద్వారా పంపితే చాలు.

4 లేఖలు స్పష్టంగాఉండాలి.

— సంపాదకవర్గం.

సమ్మెరు రెవెన్యూయిల్ లేబర్ యూనియన్ తోడ్పాటు

రాజమండ్రి, ఆగస్టు 20

రాజమండ్రి రెవెన్యూయిల్ లేబర్ యూనియన్ జనరల్‌బాడి సమావేశం నిన్నటి రోజు యూనియన్ అధ్యక్షులు శ్రీ అప్పిలకాపు స్వామి అధ్యక్షతన జరిగింది. ఆ సమావేశంలో ప్రభుత్వ పనివారల సమ్మెను బలపరుస్తూ తీర్మానించారు.

సామర్లకోట కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశం

సామర్లకోట, ఆగస్టు 20

సామర్లకోట పట్టణ కమ్యూనిస్టు పార్టీ సర్వసభ్య సమావేశం ఈనెల 16వ తేదీ ఆర్. జోబాయిగారి అధ్యక్షతన జరిగింది. జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ యిరుగంటి నాగేశ్వరరావు గారు హాజరయ్యారు.

మునిసిపల్ ఎన్నికలను సమర్థవంతంగా, గ్రామంలోని అన్నివార్డులలో పార్టీశాఖలను ఈ నెలాఖరు లోపల ఏర్పాటుచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

సభలు సమావేశాలు

నెల్లూరుజిల్లా, కోవూరు శాఖలో కమ్యూనిస్టుకమిటీ సమావేశం ఈ నెల 27 వ తేదీ ఉదయం 8 గంటలకు దామరమడుగులో జరుగుతుంది.

• • •

తాడిపత్రి శాఖలో వ్యవసాయ కూలీ సంఘ మహాసభ ఆగస్టు 31 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1 గంట నుండి జరుగును. ప్రతినిధుల కందరికీ పుచిరభోజన సౌకర్యాలు యేర్పాటు చేయబడ్డాయి. రాష్ట్ర వ్యవసాయ కూలీసంఘ కార్యదర్శి శ్రీ గుంటూరు భాస్కయ్య, శ్రీ తరిమెల నాగిరెడ్డి గారలు ప్రసంగిస్తారు.

• • •

తాడిపత్రి శాఖలో కమ్యూనిస్టు పార్టీ మహాసభ సెప్టెంబరు 1 వ తేదీన తాడిపత్రిలో జరుగుతుంది.

• • •

సిద్దిపేట శాఖలో కమ్యూనిస్టు పార్టీ మహాసభ సెప్టెంబరు 1,2 తేదీలలో సంగుపూరు గ్రామంలో జరుగుతుంది. మహాసభ 1 వ తేదీ ఉదయం 1 గంటకు ప్రారంభమవుతుంది.

తెనాలి శ్రీ కారదా నికేతన్ హిందీ విద్యాలయ తృతీయ వార్షికోత్సవం ఈనెల 17 వ తేదీ తెనాలి వి. యస్. ఆర్. కళాశాల ఆంధ్ర భాషోపన్యాసకులు శ్రీ కొండూరు వీరరాఘవాచార్యులుగారి అధ్యక్షతన జరిగింది.

వైద్యపరీక్షలో ఉత్తీర్ణులైన తర్వాత మూడేళ్ళు గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తామని విద్యార్థుల పద్దేళ్ళలోపుగల పామిలీలుమాత్రమే అర్హులని కోర్కెపత్రాలలో ఆరోగ్యశాఖా మంత్రి తెలిపారు.



మీ పాలసీకి కాలాతీతము అయిపోయిందా?

మీయొక్క పాలసీకి చెల్లింపు విలువ పొందే కాలానికి ముందే కాలాతీతము, ఆ పరిస్థితిలో అయి నెలలకి కట్టవలసి వచ్చుంటా, రెండేళ్లకి కట్టవలసిందా గడువు వుంటా, దానిని తిరిగి చెల్లింపులోకి తీసుకువచ్చే దాన్ని ప్రత్యేక పునరుద్ధరణ ప్రణాళికగా పిలవబడే పథకాలలో పాలసీదారులు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వారి ఏజంటుగారి దగ్గరకు వెళ్ళి తీసుకువస్తారు. ఈ ప్రత్యేక ప్రణాళిక యిప్పుడున్న పాలసీదారులు ప్రణాళిక గడువు లావుపాయిగానైనా వుండవచ్చు. సమయ దీపిక కూడా చేయబడుతుంది. దాని కాలాతీతమయిన పాలసీల మీద మీ పాలసీని తిరిగి చెల్లింపు యిస్తారేమో. మీ దగ్గర కాలాతీతమైన పాలసీ వుంటే దానిని తిరిగి పునరుద్ధరించుకోండి.

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

భూస్వాములంటే కళావారి నిర్వచనం

39 యకరాలు, లేదా 5400 రూపాయల నికరాదాయంపైబడినవారే భూస్వాములట

('విశాలాంధ్ర' విలేఖరి)

హైదరాబాద్, ఆగస్టు 21

5400 రూపాయలకన్నా ఎక్కువ నికరాదాయం వచ్చే భూకమతాలు, లేదా యకరాల లెక్కలో చెప్పాలంటే 39 యకరాలకన్నా ఎక్కువ భూమిగలవారు మాత్రమే తన దృష్టిలోనూ, తన ప్రభుత్వం దృష్టిలోనూ భూస్వాములని రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు నేడు ఆంధ్ర శాసనసభలో స్పష్టంచేశారు.

భూకమతాల బిల్లు పై చాలరోజులుగా సాగిన చర్చకు జవాబు చెబుతూ మంత్రిగారు భూస్వాములంటే తమ ఈ నిర్వచనాన్ని బయట పెట్టారు. 39 యకరాలమీద 5400 రూపాయల నికరాదాయం రాకపోవచ్చునని తా ననుకొంటున్నప్పటికీ దాని నిర్వచనం చేస్తున్నానన్నారు.

బిల్లు పై చర్చ సందర్భంలో కాంగ్రెసువారంతా భూస్వాములనీ, కాబట్టి భూస్వామి మంత్రినీ జరిపిన విమర్శలు తనకు బాధకలిగించాయని ఆయన అన్నారు. అందుచేతనే కానిప్పుడే నిర్వచనం చేశానన్నారు.

భూసంస్కరణల విషయమై అనేక దేశాలను ఉదహరించి, చైనా రష్యాల ప్రసక్తే లేదని శ్రీ సుందరయ్యగారు విమర్శించారన్నారు. ఆ రెండుదేశాలూ అనుసరిస్తున్న సిద్ధాంతాలతో తాము ఏకీభవించడం లేదుకాబట్టి వాటినిగురించి ఉదహరించలేదని మంత్రిగారు సెలవిచ్చారు.

చైనాలో రైతులకు మొదట కూలికొద్ది భూమిని మాత్రమే పంచిపెట్టారనీ, ఆ తరువాత వారిని సహకార సంఘాల్లోకి తెచ్చారనీ చెప్పి, అలాంటి ఇబ్బందులకు ప్రజల్ని తాము గురిచేయదలచుకోలేదన్నారు.

ఒకప్రక్క భూమిలేని రైతాంగం, మరొకప్రక్క భూస్వాముల మధ్యస్థంగా ఉండేదే 5400నికరాదాయంవచ్చేభూకమతం అని తాము భావిస్తున్నామన్నారు.

ఈ బిల్లు సమగ్రంగా లేదంటున్నారు. తెలంగాణాలో సమగ్రమైన శాసనం ఒకటి చేశారు. అయితే అతరువాత దానికిసవరణ బిల్లు లెన్నో వచ్చాయి. ఆ అనుభవం నుండి నేర్చుకొని దలచాము. అందువల్లనే దఫాలవారీగా బిల్లులు తేదలిచామన్నారు.

ఈ బిల్లువల్ల పంపకానికి చాల తక్కువ భూమే మిగులుతుందంటున్నారు. ఈ బిల్లును తేవడంలో పంపకంకోసం భూమిని సంపాదించడం తమ ఉద్దేశ్యం కానేకాదని మంత్రిగారు ఖండితంగా తెలిపారు.

తక్కిన ఆదాయాలపైనికూడా గరిష్ఠ పరిమితులను విధించాలని కొందరన్నారు. అలాంటిది జరుగుతే తమ అభ్యంతరం ఏమీలేదన్నారు. అయితే అది తమ పనికాదన్నారు. అదంతా జరిగే వరకుతాము చాచుకొని కూర్చోవలసలేదన్నారు.

'రాజకీయ బాధితులకు' భూమి ఇవ్వక తప్పదట

బంజరు భూములను ముందు పంచకూడదా అని కొందరన్నారు. నిజమే. ఆపని చేస్తున్నామని ఈ విషయమై ఒక జి. ఓ. ను జారీ చేశామని రెవెన్యూమంత్రి అన్నారు.

'రాజకీయ బాధితుల' విషయమై ప్రస్తుంగిస్తూ "వారికి భూమి ఇవ్వక తప్పదు" అని అన్నారు. "వాళ్ళు పేదవాళ్ళంటివారు. వాళ్ళకు పూజించాలి. ఇంతదేనికి వాళ్ళకు ఇచ్చేది 24 నేల యకరాలు మాత్రమే" అని వారన్నారు.

కొద్దిమంది చేతుల్లో భూమి కేంద్రీకృతం అయిందని కొందరు చేసిన వాదన తప్పుఅని మంత్రిగారు అన్నారు. 30 స్టాండర్డ్ యకరాలకు పైబడిన కమతాలు కలవారు, భూ పంపకములలో 18 శాతం (సూరింట ఒకశాతంకన్నా కొంచం తక్కువ) ఉన్నారనీ, వారి చేతిలో మొత్తం భూమిలో 13.2 శాతం ఉన్నదనీ తమవద్దనున్న లెక్కలను బట్టి తేలుతున్నదన్నారు. ఇది తప్పకుండా భూమి కేంద్రీకరణ అని అన్నారు.

ఈ బిల్లులో నిర్ణయిస్తున్న గరిష్ఠ పరిమితి ఎక్కువన్న విమర్శ సరికాదట. ప్రజాళికి ప్రకారం తలసరి జాతీయాదాయం 281 రూపాయలు. అంటే అయిదుగురు సభ్యులగల కుటుంబానికి 1405 రూపాయలు. కుటుంబకమతం అంటే 1200 రూపాయల నికరాదాయం వచ్చేదని తాము చెప్పినదానికి ఇది ఇంచుమించు సరిపోతున్నదని మంత్రిగారన్నారు. గరిష్ఠ పరిమితి కుటుంబ కమతానికి నాలుగున్నర రెట్లు ఉండాలి కాబట్టి, తాము నిర్ణయించిన గరిష్ఠ పరిమితి ఎక్కువేమాత్రమూ కాదని లెక్కతేల్చేశారు మంత్రిగారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల భూముల ఫలసాయంలో చాల వ్యత్యాసంవుంది కాబట్టి యకరాల ప్రాతిపదికపైన కాకుండా, రాబడి ప్రాతిపదికపై గరిష్ఠ పరిమితిని నిర్ణయించామన్నారు. దీనివల్ల చిక్కులులేకుండా, ఈ పరిమితి త్వరగా అమలుజరపడానికి వీలుంటుందన్నారు.

లెక్కల గారడీ

గరిష్ఠ పరిమితిలో మూడోవంతు పశువుల మేతకింద అదనంగా ఇవ్వడం చాల ఎక్కువన్న విమర్శ సరికాదని మంత్రిగారన్నారు. ఏడెకరాలు దున్నే గొడ్డుమేతకు మూడెకరాలలో పెరిగే గడ్డి అవసరమవుతుందని తమ అంచనా అన్నారు. దున్నే భూమిలో మూడూ సగం అన్నమాట అలాంటప్పుడు తాము మూడోవంతు మాత్రమే కలపడం ఎక్కువేమీ కాదని లెక్కతేల్చారు.

వ్యవసాయ ఖర్చులకింద నూరింటు యాభైశాతంలు పరిగణించడం బాగా ఎక్కువ అని అన్నారు. ఒక కమిటీ నివేదిక ప్రకారం వ్యవసాయ ఖర్చుల నిష్పత్తి ప్రమాణం 38 శాతం, కరువు ప్రమాణం 78 శాతం. ఈ రెండింటికీ సగటు లెక్కతేల్చితే నిర్ణయించామన్నారు.

ఇక గరిష్ఠపరిమితికి పైబడిన భూములకు చెల్లించే నష్టపరిహారం ఎక్కువగా వున్నదంటూ నిందించారన్నారు. మిరాసీదారీ చట్టం ప్రకారం యకరం ఒక్కంటికి ఇచ్చే నష్టపరిహారం మద్రాసులో 9 రూపాయలు, ఉత్తరప్రదేశ్‌లో 27, బీహారులో 88, పశ్చిమబంగాల్లో 20, ఒరిస్సాలో 10, అస్సాంలో 30, రూపాయలున్నారు. ఎకరంఒక్కంటికి నికరాదాయం 150 రూపాయలుండి, నికరాదాయాన్ని లెక్కకట్టడంలో పది సంవత్సరాల ప్రాతిపదికను అంగీకరించే పరిస్థితిలో ప్రస్తుత బిల్లు ప్రకారం యకరం ఒక్కంటికి ఇచ్చే నష్టపరిహారం 15 వందల రూపాయలుంటుందనిమంత్రిగారు వివరించారు.

భూకమతాల బిల్లు

సిఫారసుల సంఘానికి నివేదన

హైదరాబాద్, ఆగస్టు 21

భూకమతాల బిల్లుపై శాసనసభలో చర్చ జరిగిన తరువాత ఆ బిల్లును సిఫారసుల సంఘానికి పంపుతూ ఆంధ్రశాసన సభ నేడు తీర్మానించింది. ఈ సిఫారసుల సంఘంలో శాసనసభ సభ్యులు 24 మంది, శాసన మండలి సభ్యులు ఎనిమిదిమందీ ఉంటారు.

ఈ విధంగా శాసనసభ్యులు సిఫారసుల సంఘంలో ఉంటారు: శ్రీయుతులు కళావెంకటరావు, ఏ. చిదంబరరెడ్డి, యస్. పల్లంరాజు, వి. కోదండరామిరెడ్డి, యం. వెంకటరాజు, చల్లపల్లి జమీందారు, తుని జమీందారు, కంభంరెడ్డి, రామబ్రహ్మం, నంబూరి శ్రీనివాసరావు, మీర్జా షుక్రుల్లా బేగ్, మేడూరి నాగేశ్వరరావు, అరిగె రామస్వామి, జె. చొక్కారావు, బి రంగారెడ్డి, పి. యస్. అప్పారావు, యస్. రామచంద్రారెడ్డి, కుందర య్య, బద్దం ఎల్లారెడ్డి, గంజి నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ (పత్తికొండ), పి. నరసింహరావు, రత్న సభాపతి, వావిలాల గోపాలకృష్ణయ్య.

ప్రధాని నెహ్రూతో నంబూద్రిపాద్ భేటీ

కేరళ పరిస్థితిపై సంభాషణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21

కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకరన్ నంబూద్రిపాద్ నేడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను కలుసుకొని కేరళరాష్ట్ర పరిస్థితులను గురించి ఒకగంటసేపు వివరించారు.

ఆ తరువాత ఆయన కేళవ్యవహారాలమంత్రి పండిత పంత్‌ను కలుసుకొని ఒక గంటకు పైగా సంభాషణలు జరిపారు.

ప్రధాన మంత్రిని కలుసుకొని బయటకురాగానే పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ నంబూద్రిపాద్ జవాబుచెపుతూ ఇలా అన్నారు:

"ప్రధాన మంత్రితో నా సంభాషణలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. ఆ సంభాషణలతో నేను సంతృప్తి పడ్డాను."

ప్రశ్న: మీ సంభాషణల వలన ఇటీవల కేరళ ప్రభుత్వానికీ, కేంద్ర ప్రభుత్వానికీ మధ్య ఏర్పడిన దురభిప్రాయాలు తొలగిపోయాయా? ప్రధాన మంత్రితో మీరు జరిపిన సంభాషణలను బట్టి ఈ విషయమై మీరు ఏమనుకొంటున్నారు?

శ్రీ నంబూద్రిపాద్: మా తరఫున చెప్పవలసినవిషయాలన్నింటినీ వివరించాను. అంతకు మించి నేనిప్పుడు మీకేమీ చెప్పనిలచేలేదు.

కేరళలోని పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి మీరు ప్రధాన మంత్రినీ, కేళవ్యవహారాల మంత్రినీ ఆహ్వానించారా అని ఒక విలేఖరి ప్రశ్నించగా "లేదు" అని శ్రీ నంబూద్రిపాద్ సమాధానం చెప్పారు. అయితే దక్షిణ మండలి సమావేశ సందర్భంలో అక్టోబరులో కేళ వ్యవహారాలమంత్రి కేరళకు రాగలరన్నారని తెలిపారు.

ప్రధానమంత్రితో తాను జరిపిన సంభాషణల సందర్భంలో శ్రీ నంబూద్రిపాద్ కేరళలో ప్రతిపక్షాలవారు నిర్వహించుతున్న విచ్ఛిన్నకరపాత్రను రుజువు చేయడానికి అనేక పత్రాలను శ్రీ నెహ్రూకు అందజేసినట్లు తెలుస్తోంది.

పండిత పంత్‌తో కేరళలోని శాంతి భద్రతల సమస్యతోపాటు, పరిపాలనకు సంబంధించిన కొన్ని విషయాలనుగురించికూడా నంబూద్రిపాద్ మాట్లాడారని తెలుస్తోంది. ఎర్నాకులంలో హైకోర్టు ప్రధాన స్థానం వుంచి, తిరువనంతపురంలో ఒక న్యాయమూర్తిగల బెంచిని పెట్టాల్సిన విషయాన్ని గురించికూడ ఆయన శ్రీ పంత్‌తో చర్చించినట్లు తెలుస్తోంది.

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి, రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్‌కు కూడా ఈవేళ శ్రీ నంబూద్రిపాద్ కలుసుకొనబోతున్నారు. వారితోవుతో ప్రధానంగా పరిపాలనా వ్యవహారాలకు సంబంధించిన సమస్యలను గురించే చర్చించగలరని తెలుస్తోంది.

మూర్క్స్ - ఎంగెల్స్ రచనలకు 80 సంపుటాలుగా కలోనియాలోని కోసత్ ప్రచురణాలయంవారు ప్రచురిస్తున్నారు. ఇప్పుడు ప్రథమ సంపుటం తెలుపడింది.

ఆహార స్వయం సమృద్ధికి సముచిత చర్యలు

ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని లోక్‌సభలో ఏకగ్రీవ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 21

ఆహారం విషయంలో దేశాన్ని స్వయం సమృద్ధిగా చేయడానికి "సముచితమైన సత్వర చర్యలను" ప్రభుత్వం తీసుకోవాలని కోరుతూ నేడు లోక్‌సభ ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది.

ఆహారసమస్యపై రెండు రోజుల పాటు చర్చజరిగినతరువాత కాంగ్రెస్ సభ్యునిచే ప్రతిపాదించబడిన ఈ తీర్మానం అంగీకరించబడింది.

ఆహారసమస్య పరిష్కరించే విషయంలో ప్రభుత్వ నిష్క్రియాన్ని ప్రతిపక్షసభ్యులతోపాటు కాంగ్రెస్ సభ్యులుకూడా చర్చ సందర్భంలో నిశితంగా విమర్శించారు.

ఆహార మంత్రి సమాధానం

చర్చకు సమాధానంఇస్తూ ఆహార, వ్యవసాయ శాఖామంత్రి దేశాన్ని ఆహారం విషయంలో స్వయంసమృద్ధి చేయడానికి ఒకగడువును నిర్ణయించడానికి అంగీకరించలేదు. గడువు నిర్ణయించ వలసిందిగా ప్రతిపక్ష సభ్యులు పదేపదే పట్టిడి చేసినా మంత్రి అందుకు అంగీకరించలేదు.

"స్వయంసమృద్ధిసేకారు; విదేశాలకు ఆహారపదార్థాలను ఎగుమతిచేయగలస్థితిలోకి రావాలనేకూడా మనలక్ష్యం. అయితే అందుకు ఒక ఖచ్చితమైన తేదీని నిర్ణయించేస్థితిలో నేను లేను. కాకంటె గొప్పవారు కూడా కొన్ని విషయాలలో తేదీలు నిర్ణయించి, విఫలమైన సంఘటనలు వున్నాయి."

ఆహారసమస్యపై నేడు రెండో రోజుచర్చలో కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు దేశంలోని ఆహార క్లిష్ట పరిస్థితిని గురించి తమ ఆందోళనను వ్యక్తపరిచారు. ఆహార పరిస్థితిని మెరుగుపరచడంలో ప్రభుత్వం ఎందుకు విఫలమైనదో కారణాలను తెలుపుతూ వివరాలు కోరారు.

రెండోరోజు చర్చ వివరాలు

శ్రీ త్రిదిబ్ కుమార్ చౌదరి (ఆర్. యస్. పి - బెంగాల్) మాట్లాడుతూ ఈయేడాది పంటబాగా వుండవచ్చునని మంత్రిగారు చెలిబుచ్చిన ఆశాభావంలో తనకేమీ నమ్మకం లేదన్నారు. కూర్చు ఉత్తర ప్రదేశ్‌లోనూ, బీహార్‌లోనూ, బెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో మా ఈ సారి సరిగాలంలో వర్షాలు పడలేదనీ, అందువలన పంటనష్టమయ్యే ప్రమాదంకలదని హెచ్చరిక చేశారు.

శ్రీ రాథేలాల్ వ్యాస్ (కాంగ్రెసు - మధ్యప్రదేశ్) గోధుమ పంటను పండించే ప్రాంతాలను ఉత్తర, మధ్య జోనులుగా విభజించడం వలన చట్టవ్యాపారానికి అవకాశం ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ఏవో చర్యలను తీసుకొంటున్నానని చెపుతున్నప్పటికీ ఆహారోత్పత్తి తగినంత పెరగలేదన్నారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య (కాంగ్రెసు-ఆంధ్ర) మాట్లాడుతూ పంటలను అధికంగా పండించాలని అడేపనిగా ప్రభుత్వం ఆజ్ఞాలను జారీచేస్తున్నదే కాని, వ్యవసాయదార్లకు అవసరమైన సరుకులను, ఎరువులను సరఫరా చేయడంలేదని విమర్శించారు.

శ్రీ శాకూర్ బాస్ (హల్‌హోత్రా (కాశ్మీరు) అధికాహారోత్పత్తికి కాశ్మీరుకు హెచ్చు మొత్తాలను కేటాయించాలని కోరారు.

ఈ ప్రభుత్వానికి పాలించే హక్కులేదు

శ్రీ కాషీర్ బరుచా (స్వతంత్ర - బొంబాయి) ప్రసంగిస్తూ ఆహార సమస్యను పరిష్కరించలేని ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఏ మాత్రంలేదని స్పష్టంచేశారు.

శ్రీ జస్వంత్ రాజ్ మెహతా (కాంగ్రెసు - రాజస్థాన్) నీటితీరువా రేట్లను తగ్గించి రైతులు అధికంగా పండించడానికి ప్రోత్సహించాలని సూచించారు.

డాక్టర్ సుబ్బరాయన్ (కాంగ్రెస్-మద్రాసు) మాట్లాడుతూ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

శ్రీమతి సుచేతా కృపలానీ మాట్లాడుతూ ఆహార డిపార్టుమెంటును కేవలం అధికారులకే వదలివేయరాదన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడానికి ప్రభుత్వం ప్రయత్నించాలనీ, ఆవిధంగా వారిచొరవ సహకారంతోను ఆహారోత్పత్తిని పెంచాలనీ కోరారు.

శ్రీ వి. భగవతి (కాంగ్రెసు - అస్సాం) ప్రభుత్వ యంత్రాంగం వ్యవసాయదారులకూ ఏ మాత్రం సహాయపడటంలేదని విమర్శించారు.

శ్రీ అరుణచంద్రగుహ (కాంగ్రెసు-బెంగాల్) మంత్రివర్గం సభ్యులకు అందజేసిన శ్వేతపత్రాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆ పత్రాన్ని యివ్వడమంటే సభ్యులను అవమాన పరచడమేనని అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో అకలిచావులు

శ్రీ సర్జూపాండే (కమ్యూనిస్టు - యు.పి.) ప్రసంగిస్తూతిండిలేకచావడం ఉత్తర ప్రదేశ్‌లో ఇటీవల మామూలు అయిందన్నారు. అయినప్పటికీ అధికారులు దీని నొక తీవ్రసమస్యగా తీసుకోవడం లేదని, విమర్శించారు. మామిడికాయ చెంకపొడుంతో చేయబడిన ఒక రొట్టె ముక్కను ఆయన సభవారికి చూపెట్టి కూర్చు ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ప్రజలు దీనిని తినాల్సి వస్తోందని తెల్పారు.

ఈ ప్రభుత్వానికి పాలించే హక్కులేదు

శ్రీ కాషీర్ బరుచా (స్వతంత్ర - బొంబాయి) ప్రసంగిస్తూ ఆహార సమస్యను పరిష్కరించలేని ప్రభుత్వానికి పరిపాలించే హక్కు ఏ మాత్రంలేదని స్పష్టంచేశారు.

శ్రీ జస్వంత్ రాజ్ మెహతా (కాంగ్రెసు - రాజస్థాన్) నీటితీరువా రేట్లను తగ్గించి రైతులు అధికంగా పండించడానికి ప్రోత్సహించాలని సూచించారు.

డాక్టర్ సుబ్బరాయన్ (కాంగ్రెస్-మద్రాసు) మాట్లాడుతూ మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

శ్రీమతి సుచేతా కృపలానీ మాట్లాడుతూ ఆహార డిపార్టుమెంటును కేవలం అధికారులకే వదలివేయరాదన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడానికి ప్రభుత్వం ప్రయత్నించాలనీ, ఆవిధంగా వారిచొరవ సహకారంతోను ఆహారోత్పత్తిని పెంచాలనీ కోరారు.

శ్రీ వి. భగవతి (కాంగ్రెసు - అస్సాం) ప్రభుత్వ యంత్రాంగం వ్యవసాయదారులకూ ఏ మాత్రం సహాయపడటంలేదని విమర్శించారు.

శ్రీ అరుణచంద్రగుహ (కాంగ్రెసు-బెంగాల్) మంత్రివర్గం సభ్యులకు అందజేసిన శ్వేతపత్రాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆ పత్రాన్ని యివ్వడమంటే సభ్యులను అవమాన పరచడమేనని అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లో అకలిచావులు

శ్రీ సర్జూపాండే (కమ్యూనిస్టు - యు.పి.) ప్రసంగిస్తూతిండిలేకచావడం ఉత్తర ప్రదేశ్‌లో ఇటీవల మామూలు అయిందన్నారు. అయినప్పటికీ అధికారులు దీని నొక తీవ్రసమస్యగా తీసుకోవడం లేదని, విమర్శించారు. మామిడికాయ చెంకపొడుంతో చేయబడిన ఒక రొట్టె ముక్కను ఆయన సభవారికి చూపెట్టి కూర్చు ఉత్తరప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ప్రజలు దీనిని తినవలసి వస్తోందని తెల్పారు.

శాసనసభ వింతలు, విశేషాలు

హైదరాబాదు, ఆగస్టు 21

ఈవేళ శాసనసభలో భూకమతాల బిల్లుపై చర్చ ముగింపు సందర్భంలో రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావుగారికి వ్యతిరేకంగానూ, ఆయన తెచ్చిన భూకమతాల బిల్లుకి వ్యతిరేకంగానూ, చర్చకుసమాధానం ఇవ్వడానికి ఆయనకిస్తున్న వ్యవధికి వ్యతిరేకంగానూ మాట్లాడుతామని ముగ్గురు కాంగ్రెసు సభ్యులు చేతులెత్తారు. ఇలాచేతులెత్తిన శ్రీయుతులు కృష్ణంరాజు బహద్దర్, డాక్టర్ చెన్నారెడ్డి, ఏ. సి. సుబ్బారెడ్డి గార్లలో, చివరివారు రెండు చేతులూ కూడా ఎత్తారు.

ఈవేళ ప్రసంగాలకు కాలపరిమితిని నిర్ణయించడం సందర్భంలో ఇలా జరిగింది. రెవెన్యూ మంత్రి, ప్రతిపక్ష నాయకులూ చాల ఎక్కువ కాలం తీసుకున్నారు కాబట్టి, తక్కిన వారికున్న వ్యవధి చాల తక్కువని స్పీకర్ అన్నారు.

కృష్ణంరాజు బహద్దర్: మా కమతాలూ, మా ఆస్తులూ పోతున్నాయని మేం మేడుస్తూంటే, భూమిలేని వారందరికీ మాట్లాడేందుకు టైము ఇస్తారేమిటండీ. (నొప్పుల నవ్వు)

అయితే మంత్రిగారినీ, వారికి కేటాయించిన టైమునీ ఎవరయినా వ్యతిరేకిస్తున్నారా అనిస్పీకర్ అడిగారు.

అప్పుడు పై ముగ్గురూ చేతులెత్తారు.

వెంటనే స్పీకర్ ఈ విషయాన్ని రెవెన్యూమంత్రి దృష్టికి తెచ్చి వారి విషయం గమనించ వలసిందని కోరారు.

రాజా సాగినూర్య నారాయణ రాజుగారు: అయితే మేము ఇక్కడ ఉండడం ఎందుకు? ఓటింగ్ వచ్చిన నప్పుడు మేము చేతులెత్తుతాము.

స్పీకర్: అది మీ ఇష్టం. కోరం కోసం మీరు ఉండాలి. సమయానికి మీరు లేకపోతే మీ ప్రభుత్వమే పడిపోతుంది. అప్పుడు సుందరయ్యను ప్రభుత్వం ఏర్పరచమని ఆహ్వానించవలసి వస్తుంది. (వి. వి.)

నంబూద్రిపాద్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

జవాబు: అందరూ జాగ్రత్తగా ఆలోచించవలసిన పరిస్థితి యిది:

ప్రశ్న: అయితే ఈవిషయంలో కేరళ ప్రభుత్వం ఏమిచేస్తున్నది?

జవాబు: ఏమిచేస్తుంది? సంఘటనలకు బాధ్యులైనవారిపై న్యాయ చట్టాలప్రకారం చర్యలు తీసుకుంటుంది. కేరళలో ఏపార్టీకెందుకు శిక్షిస్తుంది.

ప్రశ్న: భారత శిక్షాస్మృతికి కమ్యూనిస్టులు చిత్తశుద్ధితోనే ఇచ్చే నిర్వచనానికి, ఇతరుల నిర్వచనానికి తేడా వుండవచ్చుగదా?

జవాబు: ఇక్కడ నిజాయితీ, బూటకాలకు అసలు తావే లేదు. ఒక చట్టాన్ని న్యాయశాస్త్ర రీత్యా నిర్వచించాలి; అంతే (అంతా విరగబడి నవ్వారు)

ప్రశ్న: ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం కల్పించుకోవద్దని ఆదేశిస్తూ కమ్యూనిస్టుపార్టీ సర్క్యులర్ జారీచేసినమాట నిజమేనా?

జవాబు: ఈ విషయంలో సర్క్యులర్ జారీచేయకలసిన అగత్యమే లేదు. సాధారణంగా అంతా పాటించవలసిన విషయం ఇది.

త్రిచూర్‌లో ఒక కమ్యూనిస్టును అరెస్టుచేసిన నేరానికి ఒక అధికారిని బదిలీచేశారన్న సంగతి నిజమేనా?

జవాబు: ఈ విషయం నేను బాహాటంగా చర్చించ దల్చుకోలేదు ఈ విషయంలో ఎదుటిపక్షం వాదనను మీరు విన్నారు. ఈ కథకు సంబంధించిన వాస్తవిక విషయాన్ని వెలుగులోకి తేవాలంటే-నేను అనేక విషయాలు బయట పెట్టవలసి వుంటుంది. వాటిని బయటపెట్టితే ఆ అధికారికి అన్యాయం చేసినవాడినవుతాను. ఆ అధికారి వచ్చి బహిరంగ సంజాయిషీ చెప్పకపోతే నేతప్పకాలంలేదు గదా? అందుకనే అధికారుల బదిలీలు, ప్రమోషన్‌లూ మున్నగువాటిని వర్చకు ఈద్వారాదనే సాధారణ సూత్రాన్ని అన్ని ప్రభుత్వాలు పాటిస్తుంటాయి.

కాంగ్రెసు ఏకపక్షానికి ఎగుడుగా వున్న చోటులో మృతిపిలల సార్మక చిహ్నాలను నిర్మించడానికి మహాగుజరాత్ జనతా పరిషత్‌వారికి అనుమతినిస్తూ అహ్మదాబాద్ కార్పొరేషన్ చేసిన తీర్మానం అమలు జరపరాదని బొంబాయి ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది.

క్రావలెను

ఆకర్షణీయమైన నమూనాల్లో కయారైన మూ 1x59 ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు, డైరీలకుమినహా మీద ఆర్డర్లు సంపాదించుటకు అనుభవగల ఏజెంట్లు కావలెను. 4 అణాల స్టాంపుతో వ్రాయండి.

Bharatkala Photo Offset Printers
P. B. No. 1775, Madras-1

నోటీసు

నాభర్త కొత్తూరు సుబ్బారావు దురభ్యాసములకు లోనైనందున ఆస్తి నిలవదని భయపడి కుటుంబమునకు జీవనాధారము యేర్పడ గలందులకు తన తాలూకు రాయపూడి డి నెం 91లో యం 8-98 క్లు జామతోటను మా దంపతులిరువురి జీవితకాలమువరకు మేమభయములు అన్యాక్రాంతము చేయకుండాను, మా జీవితానంతరం మా స్త్రీ పురుష సంతతి సర్వహక్కులతో అనుభవించులాగున ఒప్పుకొని నేను కోరినప్పుడు దస్తావేజు వ్రాసియిచ్చులాగున 24-7-58 కల వుత్తరం వ్రాయించి యిచ్చినాను కనుక పదరాస్తిని యితరులెవరు కొనగూడదనిన్ని, కొన్నను చెల్లదనిన్ని యిందు మూలముగా తెలియపర్చడమయినది.

కొత్తూరు తులశమ్మ

రాలెను మించిన సైకిల్‌ను మీరు కొనలేరు

రాలె

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సైకిల్

SRC-53 TE

బ్లాకు సమితులలో ప్రాతినిధ్యం

హైదరాబాద్, ఆగస్టు 20

వివిధ బ్లాక్ సమితులలోను జిల్లా అభివృద్ధి సంఘాలలోను ఆయా ప్రాంతాలలోని శాసనమండలి సభ్యులనుకూడా నియమించాలనిఉత్తర్వులు పంపించినట్లు ఆంధ్ర ప్రదేశ్ శాఖామంత్రి శ్రీ బి. వి. రాజారాం శాసనమండలిలో స్వతంత్రసభ్యుడు శ్రీ పి. శ్రీరామమూర్తిగారు వేసిన అశ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. (వి. వి.)

పరిమితిని మించిన కమతాలు

కళావారిచ్చిన కొన్ని లెక్కలు

హైదరాబాదు, ఆగస్టు 21

భూకమతాల బిల్లును సమర్థిస్తూ రెవెన్యూమంత్రి శ్రీ కళావెంకటరావుగారు ఈవేళ శాసనసభలో ప్రసంగిస్తూ, గరిష్ఠపరిమితిని మించి ఆయాప్రాంతాల్లో ఉన్న కమతాల లెక్కలను కొంత తెలిపారు. అవ్యవధిగా అందిన సమాచారాన్నిబట్టే ఈ వివరాలిస్తున్నానన్నారు.

పశ్చిమగోదావరిజిల్లా పూళ్ళలో, గరిష్ఠపరిమితిని మించిన కమతాలు కలవారు ఏడుగురు భూస్వాములు వారివద్ద 439 యకరాల అదనపు భూమిలభిస్తుంది.

గుంటూరుజిల్లా నందూరులో ఒక భూస్వామివద్ద పరిమితినిమించి 680 యకరాల అదనపుభూమి వుంది.

అనంతపురం జిల్లాలోని హంపాపురంలో పరిమితిని మించిన కమతం కల భూస్వామి ఒకరున్నారు. అనంతపురంజిల్లాలోని కందుకూరులో ఇలాంటి భూస్వామి ఒక్కరూ లేరన్నారు. (వి. వి.)

హైవేస్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం

అక్టోబరు 25 న హైద్రాబాద్‌లో సమావేశం

హైద్రాబాద్, ఆగస్టు 20

హైవేస్ ఉద్యోగుల సంఘ కార్యవర్గ అత్యవసర సమావేశం అక్టోబరు 25 వ తేదీ ఉదయం 10 గంటలకు హైద్రాబాద్‌లో జరుగుతుందని కార్యదర్శి శ్రీ వి. హనుమంతరావుగారు ప్రకటిస్తున్నారు. హైవేస్ ఉద్యోగుల జీతాల సమస్యను బ్రహ్మానందరెడ్డి కమిటీకి అప్పజెపుతామని ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని గురించి చర్చలు జరుగుతాయి. (వి. వి)

రాజధానిలో ఒకరోజు హర్తాళ్‌కి సన్నాహం

హైద్రాబాద్, ఆగస్టు 22

మున్సిపల్ కార్పొరేషనువారు చేసిన వృత్తిపన్ను ఆర్డ్రాయిన్సు పన్నులకు నిరసనగా ఈ నెల 28 వ తేదీన హర్తాళ్ చేయాలని ఉభయసంఘాల కార్యకర్తలు నిశ్చయించారు. ఈ నిర్ణయాన్ని వివిధ కార్మికసంఘాల కార్యదర్శులు బలపరుస్తూ ఒక ప్రకటన చేశారు.

సత్వరమే అణ్వస్త్ర పోటుకు పరీక్షలకు స్వస్తిచెప్పవలసిందిగా టోకియోలోసమావేశమైన అణ్వస్త్ర వ్యతిరేక చతుర్థ మహాసభ ఒక తీర్మానం చేసింది.

బీడీ కార్మికులకు కనీస వేతనాలు

భోపాల్, ఆగస్టు 21

రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల కనీసవేతనాల్ని నిర్ణయిస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

సంపాదకవర్గం: కొండా వెంకటప్పయ్య (అధ్యక్షులు); కాట్రగడ్డ బాజగోపాలరావు, ఏటుకూరి బలరామమూర్తి - ఎడిటర్, ప్రింటర్, & పబ్లిషర్, విశాలాంధ్ర విద్యాన సమితి తరఫున కాట్రగడ్డ బాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ - 2.